సాక్షి 24|7
కర్నూలు
ఆదివారం 7-1-2018

గార్లదిన్నె ఏపీజీబీ మేనేజర్ సజీవ దహనం

- కారులో మంటలు.. తెరుచుకోని డోర్లు
- పూర్తిగా కాలిపోయిన శరీరం
- దద్దణాల ప్రాజెక్టు సమీపంలో దుర్ఘటన



దగ్ధమవుతున్న ప్యాపిలి మండలం గార్లదిన్నె ఏపీజీబీ మేనేజర్ సత్తుపల్లి రాజేష్ కారు

వివరాలు మెయిన్‌లో..

పడకండ్ల దళిత కాలనీ పేదల స్థలాల్లో పోలీసుల సాక్షిగా టీడీపీ నేతల హల్‌చల్



- పడకండ్లలో ఇళ్ల స్థలాలపై టీడీపీ నేతల కన్ను
- దళితులను దౌర్జన్యంగా ఖాళీ చేయిస్తున్న వైనం
- అధికారానికి జీ హుజూర్ అంటున్న రెవెన్యూ, పోలీస్


దళితులపై దౌర్జన్యం.



పాదులు తీస్తూ మధ్యలో ఆపేసిన ఇంటి స్థలం దగ్గర నిల్చున్న ఈమె పడకండ్ల దళిత కాలనీకి చెందిన రాములమ్మ. ఈమెకు నిలువ నీడ లేదు. నిరుపేద కావడంతో ప్లాట్ నెంబర్ 25ను ఇంటి స్థలం కింద కేటాయించారు. ఇల్లు వేసుకోమని అధికారులు సూచించడంతో శని వారం పాదులు తీసుకునేందుకు కూలీలను తీసుకొచ్చింది. ఇంతలోనే పోలీసులు అడ్డుకుని వెనక్కి పంపించారు. తమ స్థలాన్ని ఆక్రమించుకునేందుకు అధికార పార్టీ నాయకులు కుట్ర చేస్తున్నారని ఆమె వాపోతోంది.

దౌర్జన్యం రాజ్యమేలితే పేదలకు కష్టకాలమే. ఆళ్లగడ్డలో సరిగ్గా ఇదే జరుగుతోంది. పేదలు బాగుపడటం అధికార పార్టీ నేతలకు నచ్చడంలేదు. ఎన్నో ఏళ్ల క్రితం ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాలను సైతం లాగేసుకుంటున్నారు. పోలీసుల సాక్షిగానే దౌర్జన్యాలకు తెగబడుతున్నారు. ఖాకీలతో పాటు రెవెన్యూ అధికారులు కూడా 'అధికారానికి' జీహుజూర్ అంటున్నారు.

వివరాలు 2 లో



సిద్ధాపురంలో నేడు సీఎం పర్యటన

కర్నూలు(అగ్రికల్చర్): ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదివారం ఆత్మకూరు మండలం సిద్ధాపురంలో జరిగే వివిధ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఆయన

మిగతా 2 లో

ట్యూటర్ల వేతన వెతలు!

13 నెలలైనా అందని వైనం

కర్నూలు(అర్బన్): సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వసతిగృహాలను ప్రభుత్వం ప్రతియేటా కొన్ని మూసేస్తోంది. అందులో పని చేసిన ట్యూటర్లకు వేతనాలు కూడా ఇవ్వడం లేదు. జిల్లాలో 2015-16 విద్యా సంవత్సరంలో 6 హాస్టళ్లు, 2016-17లో 23 హాస్టళ్లు, 2017-18లో 16 హాస్టళ్లను మూసేసింది. ఒక్కో దాంట్లో నలుగురు ప్రకారం ట్యూటర్లుగా పనిచేసిన వారికి 13 నెలలుగా వేతనాలు ఇవ్వలేదు. డిగ్రీ, బీఎడ్ పూర్తి చేసిన వారు వీటిలో ట్యూటర్లుగా పనిచేశారు. నెలకు రూ.1,500 అయినా వస్తుందనే ఆశతో ఉదయం, సాయంత్రం వేళల్లో 8,9,10 తరగతుల విద్యార్థులకు ట్యూషన్లు చెప్పారు. అయినా వీరికి వేతనాలు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. 2016-17 ఆర్థిక సంవత్సరంలో అవసరమైన మేరకు బడ్జెట్‌ను విడుదల చేసినా, ఈ హాస్టల్స్ వెబ్‌సైట్‌లో బడ్జెట్‌ను తీసుకునేందుకు వీలుగా ఆప్షన్ పెట్టలేదు. దీంతో బడ్జెట్ విడుదల చేసినా ఉపయోగించుకోలేని పరిస్థితి. 2017 మార్చిలో ట్యూటర్ల జీతాలకు అవసరమైన రూ.10 లక్షలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరామని, విడుదల చేసిన వెంటనే డీడీఓ కోడ్ ద్వారా డ్రా చేసి వేతనాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు యు.ప్రసాదరావు తెలిపారు.

వేతనాలు వెంటనే ఇవ్వాలి - మహమ్మద్ రఫీ, ట్యూటర్, గోనెగండ్ల


మహమ్మద్ రఫీ, ట్యూటర్

గోనెగండ్ల ఎస్సీ బాలుర హాస్టల్‌లో మూడేళ్ల పాటు పని చేశా. గత విద్యా సంవత్సరం ప్రారంభంలో హాస్టల్ మూసేశారు. హాస్టల్ కొనసాగుతూ ఉంటే ఎప్పుడో ఒకప్పుడు వేతనాలు వస్తాయనే ఆశ ఉండేది. దాన్ని మూసేసిన నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి.

దళితులపై దౌర్జన్యం

ఆళ్లగడ్డ:



ఈమె పేరు శివారం ఓలమ్మ. పడకండ్ల దళిత కాలనీకి చెందిన ఈమెకు ప్రభుత్వ ఇంటి స్థలం మంజూరైంది. లాటరీ ద్వారా ప్లాట్ నెంబర్ 71 కేటాయించారు. ప్రస్తుతం ఇద్దరు పిల్లలు, భార్యతో కలిసి బాడుగ ఇంట్లో ఉంటున్నారు. ఇప్పుడు పక్కాగృహం నిర్మించుకుందామని పాదులు తీసుకునేందుకు వస్తే అధికారులు, గ్రామ టీడీపీ నాయకులు అడ్డుకున్నారు. ఎవరికి చెప్పకోవాలో తెలియడం లేదని ఆమె కన్నీరు పెట్టుకుంటోంది.

ఆళ్లగడ్డ నగర పంచాయతీలోని పడకండ్ల దళిత కాలనీలో 2008వ సంవత్సరంలో సర్వే నంబర్ 445/2లోని 4.3 ఎకరాల పొలంలో 95 ప్లాట్లు వేసి..దళితులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేశారు. ఇందులో కొందరు ఇళ్లు నిర్మించుకున్నారు. చాలామందికి స్తోమత లేక, ప్రభుత్వం నుంచి సాయమందక అలాగే స్థలాలను చూపెట్టుకుని ఉంటున్నారు. ఇటీవల రెవెన్యూ అధికారులు స్థలాలను ఖాళీగా ఉంచకూడదని, వెంటనే నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. దీంతో స్తోమత లేకపోయినా అనేక మంది నిర్మాణాలు మొదలుపెట్టారు. ఇంతలోనే వీటిపై అధికార పార్టీకి చెందిన ఇద్దరు గ్రామ స్థాయి నేతల కన్ను పడింది. ఈ స్థలాలను ఆక్రమించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. నిరుపేదలు ఇళ్ల నిర్మాణం కోసం పునాది గుంతలు తీసుకుంటుండగా వారిని అడ్డుకుని.. అక్కడి నుంచి ఖాళీ చేయించాలని పోలీసులు, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. దీంతో రెవెన్యూ అధికారులు అక్కడికెళ్లి అడ్డుకోవాలని సూచించారు. బాధితులందరూ ఎదురుతిరిగారు. ఒకానొక దశలో వారి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో 'తమ్ముళ్లు' పోలీసులను అక్కడికి పంపించారు. ఇంతలోనే కొందరు పచ్చనేతలు కూడా అక్కడికొచ్చి హల్‌చల్ చేశారు. పునాది గుంతలు తీస్తున్న జేసీబీని, పనులు చేస్తున్న కూలీలను బెదిరించి వెనక్కి పంపించారు.

ఎంపీ బుట్టా రేణుక ఇల్లు ముట్టడి


ఎంపీ ఇంటిని ముట్టడించిన గిరిజన సంఘాల నాయకులు

కర్నూలు సీక్యాంప్: కర్నూలులోని ఎంపీ బుట్టా రేణుక ఇంటిని శనివారం..గిరిజన సంఘాల నాయకులు ముట్టడించారు. ఈ సందర్భంగా సుగాలి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకుడు గూండాల్ నాయక్, ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు చంద్రప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్ మాట్లాడారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో కలుపుతానని సీఎం చంద్రబాబు చెప్పడం.. దానికి ఎంపీ బుట్టారేణుక వంత పాడడం సిగ్గుచేటన్నారు. జిల్లాలో గిరిజన బతుకులు ఎంపీకి కనిపించవా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో గిరిజనులకు సబ్‌ప్లాన్ నిధులు ఇస్తామని, సంక్షేమ పథకాలు పెంచుతామని హామీ ఇచ్చి మరచిపోయారన్నారు.

పోస్టాఫీస్‌లో డిపాజిట్ ఫారాల కొరత

కర్నూలు (ఓల్డ్‌సిటీ): కర్నూలులోని హెడ్ పోస్టాఫీసులో డిపాజిట్ ఫారాలు (పే-ఇన్-స్లిప్స్) కరువయ్యాయి. కాగితంపై రబ్బర్‌స్టాంపు వేసి ఖాతాదారులకు పే-ఇన్ స్లిప్‌గా ఇస్తున్నారు. ఒకవైపు తపాలా శాఖ అధికారులు సేవింగ్ ఖాతాలను పెంచేందుకు మేళాలు, ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. మరోవైపు ఎవరైనా చైతన్య వంతులై పోస్టాఫీసుకు వస్తే అంతగా ప్రోత్సాహం కనిపించడం లేదు. డిపాజిట్ ఫారాల సరఫరాలో బ్రేక్ రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

జీఎన్ఎస్ఎస్ కాలువలో పడి వ్యక్తి మృతి


మృతిచెందిన రాముడు

అవుకు: మండల కేంద్రానికి సమీపంలోని తాడిపత్రి దారిలో ఉన్న జీఎన్ఎస్ఎస్ కాలువలో పడి ఓ వ్యక్తి మృతి చెందాడు. ఎస్ఐ వెంకట్రామిరెడ్డి వివరాల మేరకు.. మండల కేంద్రానికి చెందిన మద్దిలేటి కుమారుడు గిత్తమ్మగారి రాముడు (35) నాపరాతి డిపోలో కూలీగా పని చేసేవాడు. మద్యానికి బానిసైన రాముడు శుక్రవారం బనగానపల్లెలో ఉన్న అక్క ఇంటికి వెళ్తున్నట్లు చెప్పి ఇంటి నుంచి వచ్చాడు. ఈక్రమంలో శనివారం తెల్లవారుజామున జీఎన్ఎస్ఎస్ వరద కాలువలో శవమై తేలాడు. మృతుడికి భార్య సుమలత, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సిద్ధాపురంలో నేడు సీఎం పర్యటన

▶ మొదటి పేజీ తరువాయి

ఉదయం 12 గంటలకు హెలికాప్టర్‌లో గ్రామానికి చేరుకుంటారు. 12.15 గంటలకు సిద్ధాపురం ఎత్తిపోతల పథకం డెలివరీ పాయింట్‌ను సందర్శిస్తారు. ఆ తర్వాత ఎత్తిపోతల పథకాన్ని స్విచ్ ఆన్‌చేసి ప్రారంభిస్తారు. అక్కడే జలహారతిలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12.45కు గ్రామసభ ప్రాంతానికి చేరుకుని..1.30 వరకు భోజన విరామం తీసుకుంటారు. తర్వాత 1.40 వరకు అక్కడ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్, స్టాళ్లను పరిశీలిస్తారు. మైనార్టీ వెల్ఫేర్‌కు సంబంధించి మల్టీ సెక్టోరల్ డెవలప్‌మెంట్ కార్యక్రమానికి, అర్బన్ హౌసింగ్ స్కీంకు, రైతు బజార్ ఏర్పాటుకు శంకుస్థాపన చేస్తారు. రెండు గంటల నుంచి 4.30 వరకు జన్మభూమి-మా ఊరు సభలో పాల్గొంటారు. 4.45 గంటలకు అమరావతికి బయలుదేరి వెళతారు.

సీఎం పర్యటన విజయవంతం చేయండి

ఆత్మకూరు: సిద్ధాపురం ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవానికి ఆదివారం సీఎం చంద్రబాబు హాజరవుతున్నందున అధికారులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ సత్యనారాయణ సూచించారు. సిద్ధాపురం ఎత్తిపోతల ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం ఆయన స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. సభకు అధికారులందరూ ప్రసంగ పాఠాలతో పాటు వారి శాఖలపై కచ్చితమైన సమాచారంతో హాజరుకావాలని సూచించారు. సీఎం తిరిగి వెళ్లే వరకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, జెడ్పీ సీఈఓ ఈశ్వర్, డ్వామా పీడీ పుల్లారెడ్డి , డీఆర్‌డీఏ పీడీ రామకృష్ణ, ఆర్టీఓ హుస్సేన్ సాహెబ్ , మెడికల్ అండ్ హెల్త్ అడిషనల్ డైరెక్టర్ వాణి, డీఎంహెచ్ఓ నరసింహులు, డీఈఓ సుల్తాన్ బేగం, ప్రత్యేక అధికారి శ్రీనివాసులు, నోడల్ అధికారి సత్యరాజ్, ఎంపీడీఓ శశికళ, తహసీల్దార్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

లష్కర్‌బాబు.. జిల్లాకు చేసిందేమిటి?

- సీఎం పర్యటనలతో ఒరిగేదేమీ లేదు
- గత హామీలకే దిక్కు లేదు
- ముచ్చుమర్రి, సిద్ధాపురం ఎత్తిపోతల పథకాలు వైఎస్‌ఆర్ చలువే
- అసెంబ్లీలో దుశ్శాసన పర్వం.. స్టేజీలపై రౌడీయిజం
- వైఎస్‌ఆర్‌సీపీ నేత బీవైరామయ్య ఎమ్మెల్యే ఐజయ్య ధ్వజం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీవై రామయ్య, పక్కన ఎమ్మెల్యే ఐజయ్య

కర్నూలు(కొండారెడ్డి ఫోర్టు) :

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లాకు చేసిన మేలు ఏమీ లేదని.. 2014 ఆగస్టులో ఇచ్చిన హామీలను ఇప్పటి వరకు అమలు చేయలేదని కర్నూలు పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు బీవై రామయ్య ధ్వజమెత్తారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జలయజ్ఞంలో భాగంగా పలు ప్రాజెక్టులను ప్రారంభించి దాదాపు 80–85 శాతం వరకు పూర్తి చేశారన్నారు. మిగతా పనులను తూతూ మంత్రంగా చేపట్టి వాటి గేట్లు ఎత్తుతూ సీఎం చంద్రబాబునాయుడు పెద్ద లష్కర్‌గా మారారని విమర్శించారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన ఎమ్మెల్యే ఐజయ్యతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ప్రాజెక్టుల ప్రారంభ సభల్లో వైఎస్‌ఆర్ పేరు ఎత్తకూడదనే ముచ్చుమర్రిలో ఎమ్మెల్యే ఐజయ్య, పులివెందులలో ఎంపీ అవినాష్ రెడ్డిల నుంచి మైక్‌లు లాక్కున్నారన్నారు. అసెంబ్లీలో మాట్లాడితే మైక్ కట్ చేయించి దుశ్శాసన పర్వానికి ..బహిరంగ సభల్లో మాట్లాడితే రౌడీల ద్వారా మైక్ లాక్కోని రౌడీ రాజ్యాన్ని ప్రోత్సహించడం ప్రజాస్వామ్యానికే మాయని మచ్చ అన్నారు. గతంలో ముచ్చుమర్రి సభలో అనంతపురం ఎంపీ జేసీ దివాకర రెడ్డి ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిడుతుంటే సీఎం ఆనందించడం వికృత ధోరణికి నిదర్శనమన్నారు. సిద్ధాపురం, ముచ్చుమర్రి పథకాలు ముమ్మాటికీ వైఎస్‌ఆర్ చలువతోనే ప్రారంభమయ్యాయన్నారు.

గుండ్రేవుల ప్రాజెక్టు మరిచావా ?

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లాలోని ఒక్క పెండింగ్ ప్రాజెక్టును పూర్తి స్థాయిలో నిర్మించకపోగా రాయలసీమకు గుండెకాయలాంటి గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణంపై నోరు మెదపడం లేదన్నారు. పక్క రాష్ట్రాలు అడ్డుకుంటున్నాయన్న సాకుతో కనీసం సర్వే పనులు చేపట్టలేదన్నారు. జన్మభూమిలో సమస్యలకు పరిష్కారం లభించడం లేదని చాలామంది ప్రజలు వెళ్లడం లేదన్నారు. కొందరు ఏదో ఆశతో వెళితే టీడీపీ నాయకుల అధికార దాహానికి బలి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగేళ్లలో లక్ష ఇళ్లను కట్టించలేని ప్రభుత్వం..ఏడాదిలో 19 లక్షల ఇళ్లను ఎలా కట్టిస్తుందని ప్రశ్నించారు. రాష్ట్రంలోని పడమటి ప్రాంతాన్ని సీఎం పట్టించుకోవడం లేదని డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తే స్వయంగా చెప్పడం దేనికి నిదర్శనమన్నారు.

> **టీడీపీకి ఓట్లు వేసినందుకు ప్రజలు సిగ్గుపడుతున్నారు - ఎమ్మెల్యే ఐజయ్య**
>
> 2014 ఎన్నికల్లో చంద్రబాబుకు ఓట్లు వేసిన ప్రజలు ఇప్పుడు ఆయన వ్యవహార తీరుతో సిగ్గపడుతున్నారని ఎమ్మెల్యే ఐజయ్య పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి పేరు ఎత్తకూడదని ముచ్చుమర్రి సభలో తన మైక్ , పులివెందులలో ఎంపీ వైఎస్ అవినాస్‌రెడ్డి మైక్ లాగేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పని చేయించినందుకు సీఎం సిగ్గుపడాలని చెప్పారు. తెలుగుదేశం పార్టీ దళితులను కించపర్చుతుందని, రాష్ట్రపతి కోవిందు కుటుంబాన్ని అనుమతి లేని బోటులో విజయవాడ కృష్ణాబ్యారేజ్‌లో ఎలా విహారానికి తీసుకెళ్తుందని ప్రశ్నించారు. కేంద్ర, ప్రభుత్వ నిధులతో ఎస్సీ కార్పొరేషన్ ఇస్తున్న ఇన్నోవా కార్లపై సీఎం బొమ్మను తొలగించాలని డిమాండ్ చేస్తున్నా ఎవరూ పట్టించుకోవడంలేదన్నారు. రైతు రథం పేరుతో ట్రాక్టర్లన్నీ టీడీపీ వారికే ఇచ్చారని, ఇందులోఅర్హులు ఒక్కరూ లేరన్నారు. కార్యక్రమంలో నాయకులు సీహెచ్ మద్దయ్య, సత్యంయాదవ్, కర్నాటి పుల్లారెడ్డి, ధనుంజయాచారి, రాజావిష్ణువర్దన్‌రెడ్డి, విజయ కుమారి, పర్ల శ్రీధర్‌రెడ్డి, రమణ, భాస్కరరెడ్డి, కరుణాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మసీదుల్లో సీసీ కెమెరాలు

పోలీసుశాఖ సూచన

కర్నూలు (ఓల్డ్‌సిటీ): ఇటీవల రాజమండ్రి మసీదులో మౌజన్ హత్య సంఘటన జరిగిన నేపథ్యంలో పోలీసు శాఖ అప్రమత్తమైంది. మసీదుల్లోనూ సీసీ కెమెరాలు అమర్చుకోవాలంటూ పోలీసు శాఖ ఉన్నతాధికారులు ఆయా మసీదుల ముతవల్లులకు సూచనలు పంపారు. సూచన ప్రతులు నగరంలోని అన్ని మసీదులకు అందాయి. ఆయా మసీదుల ఇమామ్‌లు చదివి వినిపించారు. సీసీ కెమెరాలను తమ సొంత డబ్బుతో అమరుస్తామంటూ కొన్ని మసీదుల్లో దాతలు ముందుకొచ్చారు.

రేపటి నుంచి దూరవిద్య సైన్స్ ప్రాక్టికల్స్

కర్నూలు సిటీ: ఈ నెల 8వ తేదీ నుంచి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ మొదటి సంవత్సరం సెమిస్టర్ సైన్స్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం కానున్నట్లు ఆ యూనివర్సిటీ సహాయ సంచాలకులు డా.ఎం అజంతాకుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఈ పరీక్షలకు వచ్చేటప్పుడు ఫీజులు చెల్లించిన రసీదులను వెంట తెచ్చుకోవాలన్నారు. ఈ నెల 8నుంచి 11వ తేదీ వరకు బొటనీ, 12వ తేదీ నుంచి 16 వరకు ఫిజిక్స్, 17నుంచి 20వ తేదీ వరకు జువాలజీ, 21నుంచి 24 వరకు కెమిస్ట్రీ, 25 నుంచి 29వ తేదీ వరకు గణితం ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయని ఆయన తెలిపారు.

జోనల్ స్థాయి స్పెల్‌బీకి గురుకుల విద్యార్థులు

కర్నూలు సిటీ: ఇటీవల మహానంది బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి స్పెల్‌బీ పోటీల్లో బీక్యాంపులోని గిరిజన గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచి జోనల్ స్థాయికి ఎంపికయ్యారు. ఆ స్కూల్ ప్రిన్సిపాల్ వి.శ్రీలక్ష్మి శనివారం ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ నెల 31వ తేదీన చిత్తూరు జిల్లాలో జరిగే జోనల్ పోటీల్లో తమ విద్యార్థులు రవళి(3వ తరగతి), ఎం.వసుంధరబాయి (4వ తరగతి), జే.గీతా బాయి(4వ తరగతి), కె.లహరి (5వ తరగతి), కె.ఆకాంక్ష(6వ తరగతి) పాల్గొనున్నారన్నారు.

ఆగని ఇసుక రగడ

- తెలుగు తమ్ముళ్ల మధ్య కొనసాగుతున్న వార్
- నార్లాపురం వంకలో ఇసుక తోడుకునేందుకు వెళ్లిన బెస్త కృష్ణుడు
- పోలీసులకు పట్టించిన మరోవర్గం!



ఇసుక తోడేందుకు వచ్చిన వారు



హైవేపై పోలీసు అధికారులు, బెస్త కృష్ణుడు

వెల్దుర్తి: తెలుగు తమ్ముళ్ల మధ్య ఇసుక వార్ కొనసాగుతోంది. శుక్రవారం మండలంలోని నార్లాపురం, బొమ్మిరెడ్డిపల్లెల మధ్య వంకలో ఇసుకను తోడుకునేందుకు వెళ్లిన అధికార పార్టీకి చెందిన మాజీ ఎంపీపీ ఎల్‌ఈ జ్ఞానేశ్వర్‌గౌడ్ వర్గంలోని ట్రాక్టర్ యజమాని బెస్త కృష్ణుడుపై అదే పార్టీ ఎంపీపీ శైలజ బావ రామాంజనేయులు కుమారులు దాడి చేసి గాయపరిచారు. వారిపై హత్యయత్నం కేసు నమోదు అయింది. ఈ ఘటన జరిగి 24 గంటలు కూడా గడవకముందే బాధితుడు బెస్తకృష్ణుడు కర్నూలులో చికిత్స పొంది తిరిగి శనివారం అదే వంకలో ఇసుక తోడుకునేందుకు రెండు ట్రాక్టర్లలో తన వారిని వెంట పెట్టుకుని వెళ్లాడు. విషయం తెలుసుకున్న డోన్ సీఐ శ్రీనివాసులు, వెల్దుర్తి ఎస్‌ఐ ఖాజావలి వెంటనే వంక ప్రాంతానికి వెళ్లి ఇసుక లోడ్ చేసుకున్న రెండు ట్రాక్టర్లను, సమీప ప్రాంతంలో ఉన్న జేసీబీని స్వాధీనం చేసుకున్నారు. ట్రాక్టర్ యజమాని బెస్త కృష్ణుడుతో పాటు మరో నలుగురిపై కేసు నమోదు చేశారు. మండల కేంద్రంలోని ఎల్లమ్మ గుడి రస్తాలో గంగమ్మ గుడి నిర్మాణానికి ఇసుక తీసుకెళ్తున్నామని బెస్తకృష్ణుడు చెబుతున్నాడు. ప్రత్యర్థులే పోలీసులకు సమాచారం ఇచ్చి ఉంటారని వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైనా తెలుగు తమ్ముళ్ల మధ్య నడుస్తున్న ఇసుక దందా, ఆధిపత్యపోరు ఎంత వరకు వెళ్తుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

నేడు జిల్లా ట్రెజరీ ఉద్యోగుల సంఘం ఎన్నికలు

ఫ్లెక్సీలతో నిండిపోయిన ట్రెజరీ కార్యాలయం

కర్నూలు(అగ్రికల్చర్): జిల్లా ట్రెజరీ సర్వీస్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం జరగనున్నాయి. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులతో పాటు మరో 9 అసోసియేషన్ పదవులకు జరగనున్న ఈఎన్నికల్లో విజయం సాధించేందుకు అభ్యర్థులు ముమ్మరంగా ప్రచారం చేసుకుంటున్నారు. ఇప్పటికే పోటీ చేస్తున్న అభ్యర్థుల ఫ్లెక్సీలతో జిల్లా ట్రెజరీ కార్యాలయం నిండిపోయింది. ఎన్నికల్లో 148 మంది ట్రెజరీ ఉద్యోగులు పాల్గొననున్నారు. అటెండరు మొదలుకుని ఎస్‌టీఓ వరకు ఓటర్లుగా ఉన్నారు. కరుణాకర్, రఘునందన్ అధ్యక్ష, కార్యదర్శులుగా ఒక ప్యానెల్, శ్రీధర్, వైఎస్‌వీ ప్రసాద్ అధ్యక్ష, కార్యదర్శులుగా మరో ప్యానెల్‌లో పోటీ చేస్తున్నారు. రాష్ట్ర ట్రెజరీ సర్వీస్ అసోసియేషన్ ప్రతినిధులు.. ఎన్నికల అధికారులు, పరిశీలకులుగా వ్యవహరిస్తున్నారు. ఎన్నిక సందర్భంగా గొడవలు జరిగే అవకాశం ఉండటంతో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు.

నల్లమలలో పోలీసుల కూంబింగ్

అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ఆదేశం



సీఎం పర్యటన బందోబస్తు విధులకు నియమించిన సిబ్బందికి శాంతిభద్రతలపై సూచనలిస్తున్న ఎస్పీ గోపీనాథ్ జట్టి

కర్నూలు: ఆత్మకూరు మండలం సిద్ధాపురం ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదివారం హాజరవుతుండటంతో స్పెషల్ పార్టీ పోలీసులు నల్లమలలో జల్లెడ పడుతున్నారు. కూంబింగ్ ఆపరేషన్‌లో భాగంగా తనిఖీలతో పాటు ప్రవేశ, నిష్క్రమణల ప్రాంతాల్లో భద్రత కట్టుదిట్టం చేశారు. బహిరంగ సభ వద్ద ప్రత్యేక మఫ్టీ పోలీసు బృందాలను నియమించారు. బందోబస్తు విధులకు హాజరైన పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ శనివారం సాయంత్రం దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడా పొరపాట్లకు తావు ఇవ్వకుండా అన్ని శాఖల అధికారులతో సమన్వయంగా పనిచేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. కమ్యూనికేషన్ మ్యాన్‌ప్యాక్‌ల ద్వారా ఎప్పటికప్పుడు సమస్యలను పైఅధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. బాడీ ఓన్ కెమెరా, డ్రోన్ కెమెరాలు, వీడియో కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు షేక్ షావలి, ఐ.వెంకటేష్, ఓఎస్‌డీ రవిప్రకాష్, డీఎస్పీలు బాబుప్రసాద్, మాధవరెడ్డి, గోపాలకృష్ణ, హుసేన్ పీరా, బాబా ఫకృద్దీన్, వినోద్‌కుమార్, మురళీధర్, ఇలియాజ్ బాషా, చక్రవర్తి, ప్రసాద్, సి.ఎం.గంగయ్య, సీఐలు, ఎస్‌ఐలు, పోలీసు సిబ్బందితో సమావేశమై చర్చించారు.

మెడికల్ పీజీ అడ్మిషన్ల కోసం నేడు నీట్ పరీక్ష

- కర్నూలులో నాలుగు కేంద్రాల్లో నిర్వహణ
- మొదటిసారిగా ఏర్పాటు
- ఒక్క నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ
- పరీక్షా కేంద్రాల్లోకి చెవి కమ్మలు, ముక్కు పుడకలూ నిషేధం

కర్నూలు(హాస్పిటల్): మెడికల్ పీజీ అడ్మిషన్ల కోసం ప్రవేశ పరీక్ష రాయాలంటే ఒకప్పుడు హైదరాబాద్, విజయవాడ, వైజాగ్, తిరుపతి వంటి నగరాలకు కర్నూలు విద్యార్థులు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ అవసరం లేకుండా కర్నూలు జిల్లా విద్యార్థులకు కర్నూలులోనే పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఆదివారం కర్నూలు నగరంలోని నాలుగు కేంద్రాల్లో మెడికల్ పీజీ అడ్మిషన్ల కోసం నేషనల్ ఎలిజిబులిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్(నీట్) నిర్వహించనున్నారు. ఈ పరీక్షల కోఆర్డినేటర్‌గా కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల డిప్యూటీ సూపరింటెండెంట్, జనరల్ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె. నరసింహులును ప్రభుత్వం నియమించింది. పరీక్షల నిర్వహణ ఏర్పాట్ల గురించి శనివారం ఆయన 'సాక్షి'కి వివరించారు. వివరాలు ఆయన మాటల్లోనే....

'మెడికల్ పీజీ అడ్మిషన్ల కోసం మొదటిసారిగా కర్నూలులోని కేవీసుబ్బారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో రెండు, జి. పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఒకటి, ఆయాన్ సెంటర్(సనత్‌నగర్)లో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ పరీక్షకో ఆర్డినేటర్‌గా తాను, పర్యవేక్షకులుగా కేవీ సుబ్బారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో నాతో పాటు ఫార్మకాలజి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రాజేష్, ఇదే కళాశాలలోని ఆయాన్ సెంటర్‌లో ఆర్థోపెడిక్ ప్రొఫెసర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, జి. పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఈఎన్‌టి ప్రొఫెసర్ డాక్టర్ ఆర్. భానుమూర్తి, డాక్టర్ సంఘమిత్ర, సనత్‌నగర్‌లోని ఆయాన్ సెంటర్‌లో ఈఎన్‌టి వైద్యులు డాక్టర్ మహేంద్రకుమార్, ఎస్పీఎం వైద్యులు డాక్టర్ సింథియా, పెథాలజి వైద్యులు డాక్టర్ వెంకటరమణ ఉంటారు. మెడికల్ పీజీ పరీక్ష ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు, ఎండీఎస్ పరీక్ష మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహిస్తారు'.

అభ్యర్థులకు సూచనలు

- అభ్యర్థులు నిర్ణీత సమయానికి ఉదయం పరీక్షకు 7.30 గంటలకే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి. 9 గంటల తర్వాత ఎవ్వరినీ అనుమతించరు. అలాగే మధ్యాహ్నం జరిగే ఎండీఎస్ పరీక్షకు 1 గంటలోపే అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి. 2.30 గంటలకంతా సెంటర్‌కు తాళం వేస్తారు.
- అభ్యర్థులు తమ వెంట ఎలాంటి ఎలక్ట్రికల్ పరికరాలు(మొబైల్ ఫోన్, రిస్ట్‌వాచ్, బ్లూటూత్, హెల్త్ బ్యాండ్, కాలుక్యులేటర్, ఎలక్ట్రానిక్ పెన్ వగైరా) తీసుకురాకూడదు. మనీ పర్సు, చలువ కంటి అద్దాలు(గాగుల్స్), హ్యాండ్‌బ్యాగ్‌లు నిషిద్ధం.
- చెవి కమ్మలు, ముక్కుపుడక, బ్రేస్‌లెట్, నగలు, ఆభరణాలు కూడా వేసుకోవడానికి వీలులేదు.

తీసుకురావాల్సిన వస్తువులు

- భారత వైద్య విధాన మండలి(ఎంసీఐ) ఇచ్చిన మెడికల్ రిజిస్ట్రేషన్ ఫొటోస్టాట్ కాపీ, అడ్మిట్‌కార్డు(అభ్యర్థి ఫొటోతో ఉన్నది) తేవాలి.
- గుర్తింపు కోసం పాన్‌కార్డు/పాస్‌పోర్ట్/డ్రైవింగ్ లైసెన్స్/ఆధార్‌కార్డులు ఏదో ఒకటి ఒరిజినల్ తీసుకురావాలి.

అర్చకులకు ట్రెజరీ ద్వారా వేతనాలివ్వాలి

– అర్చక, ఉద్యోగుల జేఏసీ సీమ జోనల్ కన్వీనర్ ప్రసాద్ శర్మ


మాట్లాడుతున్న ప్రసాద్ శర్మ

కర్నూలు(న్యూసిటీ): దేవాదాయ, ధర్మాదాయ శాఖలోని దేవాలయాల్లో పని చేస్తున్న అర్చకులు, సిబ్బంది, భజంత్రీలకు ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలని అర్చక, ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ రాయలసీమ జోనల్ కన్వీనర్ ఇంద్రకంటి ప్రసాద్‌శర్మ డిమాండ్ చేశారు. శనివారం పాత బస్టాండ్‌లోని నగరేశ్వరస్వామి దేవాలయంలో కర్నూలు జిల్లా అర్చక, ఉద్యోగులు, భజంత్రీల సమాఖ్య సమావేశం నిర్వహించారు. అర్చకులకు సకాలంలో వేతనాలను ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్చకులు దివాకరశర్మ మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యక్రమాలకు కార్యనిర్వహణాధికాలు(ఈఓలు)లను పంపించాలన్నారు. అర్చకులకు పీఆర్‌సీ ప్రకారం వేతనాలు చెల్లించాలన్నారు. జేఏసీ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జేఏసీ జిల్లా కన్వీనర్‌గా ఉరుకుంద నరసింహస్వామి దేవస్థానం ప్రధాన అర్చకుడు వీరప్ప, కో– కన్వీనర్‌గా నందవరం చౌడేశ్వరి ఆలయం ఉద్యోగి జి.గోవిందరెడ్డిని ఎన్నుకున్నారు. వేద పండితులు మోహన్, గోవిందరెడ్డి, శ్రీనివాసులు, పెద్ద మహేష్, నారాయణ, సురేష్‌శర్మ పాల్గొన్నారు.

తిరుమల సమాచారం



తిరుమలలో శనివారం భక్తుల రద్దీ పెరిగింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 22 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6గంటలకు అందిన సమాచారం :గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు– ఖాళీ లేవు
రూ.500 గదులు– ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ – ఖాళీ లేవు
వసంతోత్సవం–ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

• 10న కేవీఆర్‌లో ఉద్యోగ మేళా

కర్నూలు సిటీ: ఈ నెల 10వ తేదీన స్థానిక కేవీఆర్ మహిళా డిగ్రీ కాలేజీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా ఏర్పాటు చేసినట్లు ఆ కాలేజీ ప్రిన్సిపాల్ డా.సీ.వి. రాజేశ్వరీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వీఆర్ ఎంటర్‌ప్రైజేస్(శ్రీసిటీ) వారు నిర్వహించే ఇంటర్వ్యూలకు 10వ తరగతి నుంచి డిగ్రీ వరకు చదివిన బాలికలు మాత్రమే అర్హులని వెల్లడించారు. పూర్తి వివరాలకు 8639497419, 7702899592 నంబర్లను సంప్రదించాలని కోరారు.

• 9న వాలీబాల్ టోర్నీ ప్రారంభం

కర్నూలు (టౌన్) : సంక్రాంతి సంబరాల్లో భాగంగా అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ (ఆప్త) ఆధ్వర్యంలో ఈ నెల 9 నుంచి వాలీబాల్ టోర్నమెంటు నిర్వహిస్తున్నట్లు ఆప్త జిల్లా కన్వీనర్ సింగం శెట్టి సోమశేఖర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక ఔట్‌డోర్ స్టేడియంలో రోజూ ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. ప్రథమ బహుమతి రూ.5 వేలు, ద్వితీయ బహుమతి రూ.3 వేల నగదుతో పాటు ట్రోఫీలు, సర్టిఫికెట్లు అందిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న వారు 9398496259 నెంబరుకు ఫోన్ చేసి టీం పేరు నమోదు చేయించుకోవాలని సూచించారు.

• 'జన్మభూమి' కోసం సెలవు రద్దు

కర్నూలు సిటీ: ఆదివారం ప్రభుత్వ పాఠశాలలకు, ఉపాధ్యాయులకు సెలవు ఉండేది. అయితే జన్మభూమి–మా ఊరు కార్యక్రమం ఉండడంతో ఆయా గ్రామాల్లోని స్కూళ్లు ఆదివారం యథావిధిగా పనిచేయాల్సి ఉందని డీఈఓ ఎస్.తహెరా సుల్తానా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జన్మభూమి కార్యక్రమం లేని పాఠశాలలకు సెలవు ఉంటుందని పేర్కొన్నారు.

• కోటలో కొనసాగుతున్న తవ్వకాలు

తుగ్గలి : మండల పరిధిలోని చెన్నంపల్లి కోటలో ప్రభుత్వం చేపట్టిన తవ్వకాలు కొనసాగుతున్నాయి. గుప్తనిధులున్నాయంటూ గతేడాది డిసెంబర్ 13న తవ్వకాలు ప్రారంభించారు. మొదట్లో గ్రామస్తులు, సీపీఐ, వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు అడ్డుకోవడంతో అధికారులు గ్రామస్తులతో ఓ కమిటీ వేసి వారి పర్యవేక్షణలో తవ్వకాలు చేపట్టారు. రోజుల తరబడి తవ్వకాలు చేసినా నిధి ఆనవాలు కనిపించక పోగా, ఇటుకలు, జంతువుల ఎముకలు, ఇనుప ముక్కలు బయట పడ్డాయి. దీంతో రూటు మార్చిన అధికారులు వారం రోజులుగా కోట బురుజులో తవ్వకాలు జరుపుతున్నారు. కోటలో సర్వేకు అత్యాధునిక పరికరాలు వస్తాయని అధికారులు చెబుతున్నా ఆలస్యం జరుగుతోంది. రెండు రోజుల్లో రావచ్చని సమాచారం. శనివారం ఆదోని ఆర్డీఓ ఓబులేసు, తహసీల్దార్ గోపాలరావు, వీఆర్‌ఓ కాశీరంగస్వామి తవ్వకాలను పర్యవేక్షించారు.

భవిష్యం



మేషం: కొన్ని వ్యవహారాలు ముందుకు సాగవు. వృథా ఖర్చులు. కుటుంబంలో చికాకులు. మానసిక అశాంతి. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

వృషభం: రాబడి కన్నా ఖర్చులు పెరుగుతాయి. దూరప్రయాణాలు. బాధ్యతలు పెరుగుతాయి. అనారోగ్యం. వ్యాపారాలు ముందుకు సాగవు. ఉద్యోగాలలో చిక్కులు.

మిథునం: ఆసక్తికరమైన సమాచారం. విందువినోదాలు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. ఇంటర్వ్యూలు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

కర్కాటకం: ఆదాయానికి మించి ఖర్చులు. దూరప్రయాణాలు. బంధువులతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు.

సింహం: నూతన కార్యక్రమాలను ప్రారంభిస్తారు. విలువైన వస్తువులు కొంటారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలమైన పరిస్థితి. దేవాలయాలు సందర్శిస్తారు.

కన్య: బంధువులతో తగాదాలు. కష్టానికి తగ్గ ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు. కళాకారులకు గందరగోళ పరిస్థితి.

తుల: ఉద్యోగ యోగం. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. పరిస్థితులు అనుకూలిస్తాయి. బంధువుల కలయిక. వ్యాపార, ఉద్యోగాలలో ఒత్తిడులు తొలగుతాయి. దేవాలయ దర్శనాలు.

వృశ్చికం: ఆసక్తికరమైన సమాచారం. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. మీ అంచనాలు నిజమవుతాయి. స్థిరాస్తి వృద్ధి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

ధనుస్సు: ఆదాయం తగ్గుతుంది. మానసిక ఆందోళన. దూర ప్రయాణాలు చేస్తారు. బాధ్యతలు పెరుగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

మకరం: కుటుంబ, ఆరోగ్య సమస్యలు. మానసిక ఆందోళన కలిగే అవకాశం ఉంది. ఆలోచనలు స్థిరంగా ఉండవు. పనులలో ఆటంకాలు. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

కుంభం: ఉద్యోగ ప్రయత్నాలలో ముందడుగు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. సన్నిహితులు, వాహన యోగం. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి దాయకంగా ఉంటాయి.

మీనం: కొత్త విషయాలు గ్రహిస్తారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకుంటారు. పరిచయాలు పెరుగుతాయి. మీ ఊహలు నిజం కాగలవు. శుభ వర్తమానాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ముందుకు సాగుతారు.

– సింహంభట్ల సుబ్బారావు

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ అండ్ నికోబార్ దీవుల్లో ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది. ఉత్తర, వాయువ్య, తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకుంటుంది. ఉత్తరప్రదేశ్, బిహార్‌ల్లోని ఉత్తర ప్రాంతాల్లో చలి పెరగనుంది. దేశంలోని వాయువ్య ప్రాంతంతోపాటు తూర్పు మధ్యప్రదేశ్‌లో చలి గాలులు వీచే అవకాశం ఉంది.

కర్నూలు వాతావరణం

గరిష్టం కనిష్టం

30.4°/15.4°
31.0/17.5

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.8	04.2
కోల్‌కతా	23.4	11.6
బెంగళూరు	27.2	14.7
ముంబై	29.6	15.7
చెన్నై	29.1	20.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	31.0/20.5	రాజమండ్రి	29.9/18.2
కర్నూలు	31.0/17.5	తాడేపల్లిగూడెం	29.9/18.2
అనంతపురం	30.8/15.0	చిత్తూరు	29.8/15.8
ఒంగోలు	30.6/20.1	తిరుపతి	29.8/15.8
మహబూబ్‌నగర్	30.6/16.1	విజయవాడ	29.7/17.0
నిజామాబాద్	30.6/14.4	హైదరాబాద్	29.6/13.1
మెదక్	30.5/10.3	రంగారెడ్డి	29.6/13.1
గుంటూరు	30.4/15.4	వరంగల్	29.3/12.0
కడప	30.3/16.0	నల్లగొండ	29.1/15.4
ఖమ్మం	30.2/09.4	కాకినాడ	29.0/18.5
ఆదిలాబాద్	30.2/07.4	శ్రీకాకుళం	28.8/14.4
కరీంనగర్	30.0/11.2	విజయనగరం	28.8/14.4
ఏలూరు	29.9/18.2	విశాఖపట్నం	28.7/18.5

బుల్లితెర

W

సాక్షి TV (SAKSHI TV)

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 సరదాగా కాసేపు
ఉ.09.30 జ్యాక్ బాక్స్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.11.30 సదరన్ స్పైస్
మ.12.30 ప్రాపర్టీ ప్లస్
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 కొత్త ప్రపంచం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
సా.06.00 రీజనల్ న్యూస్
సా.06.30 న్యూస్ ఫీచర్
రా.07.30 స్టార్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 బోస్
ఉ.09.30 జగపతి
మ.12.00 అపరిచితుడు
మ.03.00 కత్తి కాంతారావు
రా.09.00 ఛాలెంజ్




మూవీస్ నౌ
ఉ.06.45 ద రాత్ ఆఫ్ వజ్రా
ఉ.09.00 క్లాష్ ఆఫ్ ద టైటన్స్
ఉ.11.00 ద జంగిల్ బుక్
సా.04.15 రష్ అవర్ 2
సా.06.05 ద అవెంజర్స్




హెచ్‌బీవో
ఉ.06.00 లైసెన్స్ టు వెడ్
ఉ.07.27 గ్రీన్ లాంతర్న్
ఉ.09.30 స్టోర్మ్స్
మ.12.42 300
సా.06.56 వార్ డాగ్స్



స్టార్ మూవీస్
ఉ.06.11 పిక్సెల్స్
ఉ.08.04 ద ఇంక్రెడిబుల్స్
ఉ.10.23 కార్స్
మ.12.43 టర్బో
సా.04.42 ఫ్రోజెన్



మా మూవీస్
ఉ.07.00 నిర్ణయం
ఉ.09.00 లీడర్
మ.12.00 సీమటపాకాయ్
సా.06.00 పసివాడి ప్రాణం
రా.09.00 అశోక్



జీ సినిమా
ఉ.04.45 బ్లాక్ అండ్ వైట్
ఉ.10.11 చెన్నై ఎక్స్‌ప్రెస్
మ.01.08 హమ్ ఆప్ కే హై కౌన్
సా.05.27 కమాండో 2
రా.08.00 ఏక్ రిష్తా:ద బాండ్ ఆఫ్ లవ్

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : కర్నూలు టౌన్ - 99511 49182, రాజ్‌విహార్ - 97053 46981, అగ్రికల్చర్ -97053 46986, హాస్పిటల్-97053 46983, కొండారెడ్డి ఫోర్టు-9505880148, లీగల్ - 94408 75411, కల్చరల్ - 98493 67922, అర్బన్ - 99667 33904, ఓల్డ్‌సిటీ - 94927 86803, న్యూసిటీ - 94407 10153, సిటీ - 99514 04424, సీ క్యాంప్ - 81214 41029, కర్నూలు - 97053 48056, కర్నూలు(ఆర్‌యూ) - 98855 90542, కర్నూలు(వైఎస్‌ఆర్‌సర్కిల్) - 88011 83099



నవరత్నాలతో పేదలకు మేలు

- ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి
- తడకనపల్లె గ్రామంలో రచ్చబండ

కల్లూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 'నవరత్నాలు' పథకాలను అమలు చేస్తామని, దీంతో రాష్ట్రంలోని పేదలందరికీ ఎంతో మేలు జరుగుతుందని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. మండల పరిధిలోని తడకనపల్లె గ్రామంలో నాయకులు జి సోమన్న, ఎం. లక్ష్మీరెడ్డి, కురువ రాముడు, ఏసన్న, సర్పంచ్ వెంకటేశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్ ఎం. మద్దిలేటి, వీసీ సంయుక్త ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరు వెంకటరెడ్డి, ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి హాజరయ్యారు. ముందుగా పార్టీ జెండాను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరు వెంకటరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కలిసికట్టుగా సమస్యలు పరిష్కరించుకోవచ్చని తడకనపల్లె గ్రామ రైతులు నిరూపించారన్నారు. రైతులందరికీ మేలు చేకూరే విధంగా హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ కాలువ నుంచి చెరువుకు ఇంజిన్ల ద్వారా నీటిని పంపింగ్ చేయించడం సంతోషకరమన్నారు. ఈనెల చివరి వరకు నీటి పంపింగ్ జరిగే విధంగా తాను కృషిచేస్తానన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని, టీడీపీ పాలనలతో అన్ని వర్గాల ప్రజల్లో అసంతృప్తి చెలరేగుతోందన్నారు. ప్రజల్లో ఉన్న అశాంతిని, అలజడిని పారదోలేందుకు తమ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి.. 'నవ రత్నాలు' పథకాలను ప్రకటించారని వివరించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే వైఎస్సార్ రైతు భరోసా పథకం కింద ప్రతి రైతుకూ రూ. 50 వేలు ఇస్తామన్నారు. అనంతరం హంద్రీ–నీవా కాలువ నుంచి చెరువుకు నీటి సరఫరా చేస్తున్న మోటారు పంపుసెట్లను, పెద్ద దేవాలయం నుంచి బురుజు గుండు వరకు ప్రధాన రహదారిని పరిశీలించారు. తండా, వామసముద్రం, ఓబులాపురం గ్రామాలను సందర్శించి అక్కడి సమస్యలను తెలుసుకున్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, చిత్రంలో గౌరు వెంకట రెడ్డి

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

కల్లూరు: ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ఆరోపించారు. అర్బన్ పరిధిలోని 31, 32వ వార్డుల్లో కార్పొరేషన్ అధికారులు శనివారం..జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. పాతకల్లూరులో జరిగిన సభలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా మాట్లాడారు. మహాత్మనగర్‌లో తాగు నీటి పైపులైన్ 4 ఇంచులతో ఏర్పాటుచేయాలన్నారు.

బకాయి సొమ్ము ఇవ్వలేదని వ్యక్తి కిడ్నాప్

చాకచక్యంగా బయటపడిన వైనం

కర్నూలు (ఓల్డ్‌సిటీ): బకాయి సొమ్ము చెల్లించాలంటూ ఒత్తిడి చేస్తూ రుణగ్రస్తురాలి భర్తను కిడ్నాప్ చేసిన సంఘటన నగరంలో చోటు చేసుకుంది. అయితే.. బాధితుడు చాకచక్యంగా తప్పించుకుని వచ్చాడు. రెండో పట్టణ పోలీసుల కథనం మేరకు.. ఐటీసీ కంపెనీ సమీపంలోని సాయినగర్‌లో నివాసం ఉంటున్న చంద్రకళ (37) రాజ్‌విహార్ సెంటర్‌లో మనోహర్ ఎంటర్‌ప్రైజెస్ షాపు నిర్వహిస్తున్నారు. వెంకటరమణ అనే వ్యక్తి ఈ ఎంటర్‌ప్రైజెస్‌లో రూ.2 లక్షలు జమ చేశారు. చంద్రకళ ఆ సొమ్ముపై కొంతకాలం వడ్డీ చెల్లిస్తూ వచ్చింది. అయితే.. నాలుగు నెలలుగా బకాయి పడింది. దీంతో శనివారం వెంకటరమణ కోపంగా వచ్చి చంద్రకళతో అసభ్యంగా మాట్లాడాడు. ఆమె భర్త శ్రీనివాసులును లాక్కెళ్లి రాజశేఖర్ అనే మరో వ్యక్తికి అప్పగించాడు. కొంత సేపటి తర్వాత చంద్రకళకు రాజశేఖర్ నుంచి ఫోన్ వచ్చింది. 'నీ భర్త మా వద్దే ఉన్నాడు. డబ్బు ఇవ్వకపోతే చంపేస్తామ'ని బెదిరించారు. అయితే.. వారి చెర నుంచి శ్రీనివాసులు తప్పించుకొచ్చాడు. శనివారం రాత్రి చంద్రకళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.

సెక్యూరిటీ గార్డుల పొట్ట కొడుతున్న అధికారులు

కర్నూలు(హాస్పిటల్): పెండింగ్ వేతనాలు చెల్లించకుండా జిల్లా అధికారులు సెక్యూరిటీ గార్డుల పొట్ట కొడుతున్నారని మాజీ ఎమ్మెల్సీ, ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పీజే చంద్రశేఖర్ విమర్శించారు. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో రిలే నిరాహార దీక్ష చేస్తున్న సెక్యూరిటీ గార్డులకు శనివారం ఆయన సంఘీభావం తెలిపారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. మునెప్ప, నగర అధ్యక్షులు వెంకటేష్, పి. రామునాయక్, రమణ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

10 నుంచి ఆలూరులో సీపీఎం జిల్లా మహాసభలు

కర్నూలు(కొండారెడ్డి ఫోర్టు) : సీపీఎం 21వ జిల్లా మహాసభలను జనవరి 10,11,12 తేదీల్లో ఆలూరు నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి పి.మధు, కేంద్ర కమిటీ సభ్యుడు ఎంఏ గఫూర్ హాజరవుతారని, మొదటి రోజు పది వేల మందితో బహిరంగసభ నిర్వహిస్తున్నామన్నారు. శనివారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఆలూరు వెనుకబాటుతనాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికే అక్కడ మహాసభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు బి.రామాంజనేయులు పాల్గొన్నారు.

మార్పు బాలకృష్ణమ్మ వర్ధంతి

కర్నూలు సిటీ: ఉపాధ్యాయ ఉద్యమయోధుడిగా గుర్తింపు పొందిన మాజీ ఎమ్మెల్సీ మార్పు బాలకృష్ణమ్మ 5వ వర్ధంతిని శనివారం స్థానిక ఏపీటీఎఫ్ కార్యాలయంలో నిర్వహించారు. ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.హృదయరాజు, నాయకులు కమలాకర్‌రావు, ఇస్మాయిల్, మరియానందం, పుల్లారెడ్డి, వెంకటస్వామి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కర్నూలు(అర్బన్): జిల్లాలో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని కర్నూలు ఎంపీ బుట్టా రేణుక అన్నారు. శనివారం తన కార్యాలయంలో బీసీ,ఎస్‌సీ,ఎస్‌టీ, మైనారిటీ విద్యార్థి సంఘం రూపొందించిన 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆమె విడుదల చేశారు. కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కె.రామకృష్ణ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షుడు వై నాగేశ్వర రావుయాదవ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం. రాంబాబు, జిల్లా అధ్యక్షుడు విజయ్, విద్యార్థి సంఘం ఉపాధ్యక్షుడు ఉదయ్, జిల్లా సహాయ కార్యదర్శి షేక్‌రియాజ్ పాల్గొన్నారు.

వైద్యశిబిరానికి విశేష స్పందన

- న్యాయసేవాధికార సంస్థ కార్యాలయంలో శిబిరం
- 200 మందికిపైగా వైద్యసేవలు



వైద్య చికిత్స చేయించుకుంటున్న జిల్లా జడ్జి అనుపమచక్రవర్తి

కర్నూలు(లీగల్) : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఉదయం 10:30 గంటలకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.అనుపమ చక్రవర్తి వైద్యపరీక్షలు చేయించుకుని కార్యక్రమాన్ని ప్రారంభించారు. రెయిన్‌బో వ్యాక్సిన్ హౌస్, లుపిన్ ఔషధ కంపెనీ వారి ఆధ్వర్యంలో జరిగిన శిబిరంలో శ్రీ శ్వాస చెస్ట్ అండ్ అలర్జీ ఊపిరితిత్తుల వ్యాధి నిపుణులు డాక్టర్ కె.శివకృష్ణ వైద్యపరీక్షలు నిర్వహించారు. 200 మందికిపైగా న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది వైద్యపరీక్షలు చేయించుకున్నారు. న్యాయమూర్తులు గాయత్రిదేవి, సోమశేఖర్, ఈ.రాజేంద్రబాబు, ఎం.బాబు, న్యాయవాద సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.నాగలక్ష్మిదేవి, బాబుసాహెబ్, రెయిన్‌బో వాక్సిన్ హౌస్ అధినేత ఎం.ప్రభాకర్‌రెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

యాదవ ఫెడరేషన్ సాధనకు ఉద్యమాలు

కర్నూలు(అర్బన్): రాష్ట్రంలో యాదవ ఫెడరేషన్ సాధించే వరకు ఉద్యమాలు చేస్తూనే ఉంటామని యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు జి. అయ్యన్న యాదవ్ అన్నారు. శనివారం స్థానిక కార్యాలయంలో 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. యాదవ సంఘం సీనియర్ నాయకులు తిమ్మయ్యయాదవ్, డా.బాలమద్దయ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ జిల్లాలో రాజకీయ పార్టీలకు అతీతంగా మార్చి నెలలో అన్ని యాదవ సంఘాలతోభారీ బహిరంగ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. యాదవ సంఘం నాయకులు దండు శేషుయాదవ్, సింధు నాగేశ్వరరావుయాదవ్, శేషఫణి యాదవ్, లక్ష్మీనరసింహయాదవ్ పాల్గొన్నారు.

హిజ్రాలకు సామాజిక న్యాయం

కర్నూలు (ఓల్డ్‌సిటీ): హిజ్రాలకు సామాజిక న్యాయం చేస్తూ ప్రభుత్వం జీవో ఎంఎస్.20 జారీ చేసినట్లు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకుడు భాస్కర్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బ్యాంకు రుణాలు వంటి వాటిలో కూడా వీరికి స్థానం కల్పించనున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాలకు సంబంధించిన దరఖాస్తు ఫారాల్లో మేల్/ఫీమేల్‌తో పాటు ట్రాన్స్‌జెండర్‌ను కూడా ముద్రించాలంటూ ఆయా శాఖల అధికారులకు ఉత్తర్వులు జారీ అయ్యాయన్నారు. పద్దెనిమిదేళ్లు నిండిన హిజ్రాలు వైద్య ధ్రువపత్రం సమర్పిస్తే నెలకు రూ.1500 పింఛన్ ఇస్తామన్నారు.

వ్యక్తి దారుణ హత్య

– అనుమానితున్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు (ఇన్‌సెట్లో) హత్యకు గురైన వడ్డె ఎల్లస్వామి

ఓర్వకల్లు: మండల పరిధిలోని హుసేనాపురం సమీపంలో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. హతుని కుటుంబసభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని చింతలపల్లె గ్రామానికి చెందిన వడ్డె ఎల్లస్వామి(67) శుక్రవారం ఉదయం 11 గంటల సమయంలో రూ. 1000 పింఛన్ డబ్బుతోపాటు ఒక జత దుస్తులు తీసుకొని కాల్వబుగ్గకు వెళ్తున్నట్లు కుటుంబ సభ్యులతో చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. మధ్యాహ్నం హుసేనాపురం వైన్ షాపులో మద్యం తాగినట్లు స్థానికులు పేర్కొన్నారు. ఆ సమయంలో అతని వెంట ఇద్దరు వ్యక్తులు కూడా మద్యం తాగినట్లు సీసీ ఫుటేజీల ద్వారా పోలీసులు గుర్తించారు. వారి మధ్య ఏమి జరిగిందో తెలీదు కాని.. శనివారం ఉదయం హుసేనాపురం సమీపంలోని జాతీయ రహదారి పక్కనే ఉన్న వేపచెట్టు కింద ఎల్లస్వామి హత్యకు గురయ్యాడు. మద్యం సీసాలతో కణతపై బాది గొంతులో పొడిచి కడుపులోని పేగులను బయటకు తీసి అతి దారుణంగా హత్య చేశారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ చంద్రబాబు నాయుడు, తాలూకా సీఐ నాగరాజు యాదవ్ ఘటనా స్థలానికి చేరుకొని హత్య జరిగిన తీరును పరిశీలించారు. ఘటన స్థలంలో లభ్యమైన పర్సు, గడియారం, దుస్తుల ఆధారంగా హతునితో కలిసి మద్యం సేవించిన దుండగులే దారుణానికి ఒడిగట్టినట్లు నిర్ధారించుకున్నారు. స్థానిక వైన్ షాపులోని సీసీ కెమెరా ఫుటేజీ ఆధారంగా హుసేనాపురం గ్రామానికి చెందిన జంగాల పెద్ద వెంకటస్వామిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. విషయం తెలుసుకున్న హతుని భార్య లక్ష్మమ్మ, కుమారుడు లక్ష్మీకాంత్, కుటుంబ సభ్యులు ఘటన స్థలానికి చేరుకున్నారు. తమకు ఎవరూ శత్రువులు లేరని.. కేవలం డబ్బు కోసమే హత్య చేశారని చెప్పారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చంద్రబాబు నాయుడు తెలిపారు. హత్యకు గల ప్రధాన కారణాలు దర్యాప్తులో వెల్లడి కావాల్సి ఉంది.

మత్స్యకారులకు చంద్రబాబు క్షమాపణ చెప్పాలి

–గంగపుత్ర సంఘం నాయకులు




ధర్నా చేస్తున్న బెస్త సంఘం నాయకులు

కర్నూలు(న్యూసిటీ): మత్స్యకారులకు సీఎం చంద్రబాబు క్షమాపణ చెప్పాలని తెలుగు బెస్త, గంగపుత్ర సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం కలెక్టరేట్ మహాత్మాగాంధీ విగ్రహం ఎదుట ఆ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు టి.మద్దిలేటి మాట్లాడుతూ.. విశాఖపట్నంలో మత్స్యకారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భయపెట్టడం శోచనీయమన్నారు. క్షమాపణ చెప్పకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 8వ తేదీ నుంచి ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చుతానని హామీ ఇచ్చి మరిచారన్నారు. ధర్నాలో కోదండరాముడు, వేదప్రకాష్, ఉల్లిందకొండ శ్రీనివాసులు, నాగరమణ, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

SUNDAY SPECIAL

నచ్చలేదంతే..!



ఒక్క నాగరాజే కాదు.. జిల్లాలో చాలా మంది యువకులు ఇలానే చేస్తున్నారు.మార్కెట్‌లో ఏ సెల్ ఫోన్ వస్తే దానిని ముందుగా వాడాలని, అందరికంటే ముందుగా తీసుకోవాలని చూస్తున్నారు. తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితిని చూడడం లేదు. దాని ఖరీదుపై ఆలోచన చేయడం లేదు. ఏది ఏమైనా తమకు ఫోన్ కావాల్సిందేనని పట్టుబట్టి మరీ కొనుగోలు చేయించుకుంటున్నారు.

పత్తికొండకు చెందిన నాగరాజు డిగ్రీ చదువుతున్నాడు. నాలుగు నెలల క్రితం రూ.10వేలు వెచ్చించి స్మార్ట్ ఫోన్ కొనుగోలు చేశాడు. దాంట్లో ఉండే అప్షన్లు అన్నీ స్నేహితులందరికీ చూపించాడు. ఇప్పుడు ఆ ఫోన్ అతనికి నచ్చలేదు. దాన్ని మార్చి..అంతకంటే పెద్దదైన రూ.18 వేల ఫోన్ కొనుగోలు చేశాడు. అదీ నాలుగైదు నెలలు గడిస్తే ఉంటుందనే గ్యారంటీ చెప్పలేం.

– కర్నూలు(కొండారెడ్డి ఫోర్టు)





- తరచూ సెల్‌ఫోన్ మారుస్తున్న యువత
- ఎక్కువ ఫీచర్లు ఉండేవాటిపై మక్కువ
- వద్దంటే అలిగి కూర్చుంటున్న వైనం
- అప్పులపాలవుతున్న తల్లిదండ్రులు

జిల్లా జనాభా **40,53,463**

సెల్‌ఫోన్ వినియోగదారులు **32** లక్షల మంది

ఒకప్పుడు విద్యార్థి గుణగణాలను లెక్కించాలంటే అతడు చదివే పుస్తకాలు, నడివడికను బట్టి ఉండేది. టెక్నాలజీ పుణ్యామా అని.. ఇప్పుడు ఆ పరిస్థితి మారింది. చేతిలో ఎంత ఖరీదైన ఫోన్ ఉంటే దానిని బట్టి అతడి నడివడికను లెక్కించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఖరీదైన సెల్‌ఫోన్ ఉండడాన్ని యువత క్రేజీగా ఫీలవుతోంది. పదో తరగతి కూడా దాటని విద్యార్థి మొదలుకొని యువతీ యువకులు, ఉన్నతాధికారులు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు ఇలా ఎవరైనా సెల్‌ఫోన్ మోజులో ఇరుక్కోవాల్సిందే. ఫీచర్స్ కోసం యువకులు తరచూ ఫోన్లను మార్చేస్తున్నారు. కొని ఇవ్వకుంటే మారం చేయడం, ఆలగడం, కాలేజీలకు వెళ్లబోమని బెదిరిస్తుండడం, కొందరైతే ఆత్మహత్యలకు కూడా పాల్పడతామని హెచ్చరిస్తుండడం..తల్లిదండ్రులకు తలనొప్పిగా మారింది. ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోయినా కొందరు తల్లిదండ్రులు అప్పులు చేసి మరీ ఫోన్లను కొని ఇస్తున్నారు. దానిని ఐదారు నెలలు వాడి.. కొత్త ఫీచర్ ఫోన్ వస్తే మూలన పడేస్తున్నారు. కొత్తదానిపై మక్కువ చూపుతుండడంతో అప్పుల తల్లిదండ్రులు తలలు పట్టుకుంటున్నారు. ఇది ఎలా ఉన్నప్పటికీ కొందరు పిల్లలు వాటికే అంకితం అవుతుండడంతో చదువులో రాణించడంలేదు. నిద్రిస్తున్న సమయంలో తప్ప ఎప్పుడూ సెల్‌ఫోన్‌లోనే కాలంగడుపుతుండడంతో విద్యార్థుల చదువుకు ఆటకం కలుగుతోంది. సెల్‌ఫోన్లను కొనిస్తే చదువు పాడవుతుందని, కొని ఇవ్వకపోతే పిల్లల ఒత్తిడికి తట్టుకోలేకపోతున్నాయని తల్లిదండ్రులు చెబుతున్నారు. దీంతో ఇంట్లో కుటుంబ సభ్యుల కంటే సెల్‌ఫోన్లే ఎక్కువగా ఉంటున్నాయి. ప్రస్తుతం జిల్లాలో ఆన్‌లైన్ మార్కెట్‌లో ఎక్కువగా సెల్‌ఫోన్ వ్యాపారం కొనసాగుతోంది.



సెల్‌ఫోన్లకు క్రేజీ పెరిగిందంటున్న సర్వేలు

2007లో 15 నుంచి 34 ఏళ్లలోపు వయస్సున్న వారిలో 34 శాతం మందికి మాత్రమే సెల్‌ఫోన్లు కలిగి ఉండగా..ఆ సంఖ్య 2017నాటికి 89 శాతానికి పెరిగినట్లు సెంటర్ ఫర్ ది స్టడీ ఇన్ డెవలప్‌మెంట్ సొసైటీ సర్వేలో వెల్లడైంది. ఇందులో 50 శాతం మంది మార్కెట్‌లో కొత్తగా వచ్చిన సెల్‌ఫోన్లనే కొనుగోలు చేసేందుకు ఆసక్తిని కనబరుస్తున్నారని సర్వే పేర్కొంది. 2016, 2017లో సెలఫోన్లను దిగుమతి చేసుకుంటున్న దేశాల్లో ఇండియాది రెండో స్థానం కాగా.. మొదటి స్థానంలో చైనా ఉంది.

మంచి పద్ధతి కాదు



“ప్రస్తుతం మారిన టెక్నాలజీతో సెల్‌ఫోన్ వాడకం మంచిదే. ఎందుకంటే దానిలోనే ప్రపంచం ఉంటుంది. ఏమి సమాచారం కావాలన్నా దొరుకుతుంది. పుస్తకాలు, నోట్స్, అదనపు సమాచారం వస్తుంది. అయితే సెల్‌ఫోన్ మోజులో పడకూడదు. దానిని ఎంత వరకు వినియోగించుకోవాలో అంతకే పరిమితం చేయాలి. మార్కెట్‌లోకి వచ్చిన కొత్త ఫీచర్ ఫోన్ల కొనుగోలుతో వచ్చే లాభ నష్టాలను తల్లిదండ్రులే వివరంగా చెప్పాలి. వారే మార్పు తెచ్చే వీలు ఉంది. నేడు ఆండ్రాయిడ్ ఫోన్లను యువత క్రేజీగా వినియోగిస్తుంది. ఇది మంచిపద్ధతి కాదు.

– విజయ శేఖర్, అధ్యాపకుడు, గవర్నమెంట్ ఒకేషనల్ జూనియర్ కళాశాల, కర్నూలు

ఒత్తిడికి గురయ్యే అవకాశం

సెల్‌ఫోన్లను ఎక్కువగా వినియోగిస్తే బీపీ పెరిగి ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. నిత్యం వినియోగించడమనేది ఒక రోగంలా మారుతుంది. మొదటి నుంచే అవసరాన్ని బట్టి వాడడం మంచిది. దానికే అలవాటు పడితే మానసిక రోగిగా మారే అవకాశం. నేటి యువత ఎక్కువగా తమ సమయాన్ని సెల్‌ఫోన్లనే గడిపేస్తోంది. పక్కన స్నేహితులు, కుటుంబ సభ్యులు, ఇతరులు ఎవరున్నారన్న విషయాన్ని కూడా పట్టించుకోవడంలేదు.

– కంచెర్ల హరిప్రసాద్, సైక్రియాటిస్టు, కర్నూలు ”

కొనుగోళ్ల నిలిపివేతపై వేరుశనగ రైతుల ఆగ్రహం

– మార్కెట్ యార్డు కార్యాలయం ఎదుట ధర్నా



ధర్నా చేస్తున్న వేరుశనగ రైతులు

కర్నూలు (వైఎస్‌ఆర్‌సర్కిల్): వేరుశనగ కొనుగోళ్ల నిలిపివేతపై రైతులు శనివారం ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్నూలు మార్కెట్‌యార్డు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో వేరుశనగను కొనుగోలు చేస్తున్న విషయం తెలిసిందే. గోదాముల కొరత కారణంగా ఉన్న సరుకును నిల్వ ఉంచలేక ప్రభుత్వం వేరుశనగ కొనుగోళ్లు నిల్పివేయాలని ఆదేశాలు జారీ చేసింది. మార్కెట్‌యార్డులో వారం రోజుల పాటు పడిగాపులు కాస్తున్న వేరుశనగ రైతులకు ఈ విషయం తెలియడంతో నిర్ఘాంతపోయారు. వ్యయ ప్రయాసాలకోర్చి తెచ్చిన సరుకును కచ్చితంగా కొనుగోలు చేయాలని మార్కెట్ యార్డు కార్యాలయం ఎదుట ఎదుట ధర్నా చేశారు. తామంతా సూదూర ప్రాంతాల నుంచి వేరుశనగ బస్తాకు రూ.60 చెల్లించి మార్కెట్‌యార్డుకు తీసుకొచ్చామని, కొనుగోళ్లు నిల్పివేయడం వలన తీవ్రంగా నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఈనెల 5వ తేదీన కొనుగోలు చేస్తామని టోకన్ జారీ చేశారనీ, ఇప్పుడేమో లేదని చెప్పడం విడ్డూరంగా ఉందని వాపోయారు. అనంతరం మార్కెట్‌యార్డు ఎంపిక శ్రేణి కార్యదర్శి జయలక్ష్మికి సమస్యను విన్నవించారు. ఇందుకు స్పందించిన కార్యదర్శి టోకన్‌లు జారీ చేసిన రైతుల వేరుశనగను కొనుగోలు చేయాలని ఆయిల్ ఫెడ్ ఇన్‌చార్జ్ అంకిరెడ్డికి సూచించారు. ఇందుకు స్పందించిన ఆయిల్‌ఫెడ్ అధికారులు 10 లాట్‌ల వేరుశనగ సరుకును కొనుగోలు చేసి రైతులను శాంతింపజేశారు.

ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యం

గుంతకల్లు డీఆర్‌ఎం ప్రతాప్‌సింగ్



డోన్ రైల్వేస్టేషన్‌లో గుంతకల్లు డీఆర్‌ఎమ్ ప్రతాప్ సింగ్

డోన్ టౌన్: ప్రయాణికుల భద్రతకు రైల్వే శాఖ ప్రాధాన్యం ఇస్తోందని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ మేనేజర్ (డీఆర్‌ఎం) ప్రతాప్ సింగ్ అన్నారు. డోన్ రైల్వేస్టేషన్‌ను తనిఖీ చేసే నిమిత్తం శనివారం ఆయన ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ నెల 18వ తేదీన సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ గుంతకల్లు డివిజన్‌లోని పలు రైల్వేస్టేషన్లను తనిఖీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. రైల్వే ఆసుపత్రి, రన్నింగ్ రూమ్, ప్రయాణికులు విశ్రాంతి గదులను డీఆర్‌ఎం ప్రతాప్ సింగ్ ఈ సందర్భంగా తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. రైల్వేస్టేషన్లలోని కొన్ని భాగాలకు వీలైనంత త్వరగా మరమ్మతులు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. డీఆర్‌ఎం వెంట డివిజన్‌లోని అన్ని శాఖల ఉన్నతాధికారులతో పాటు స్టేషన్ మేనేజర్ నాగేశ్వరరావ్, శానిటరీ అధికారి నాయక్ తదితరులు ఉన్నారు.

- నిరసనలు, నిలదీతల నడుమ 'జన్మభూమి'
- తలలు పట్టుకుంటున్న అధికారులు
- తెర్నేకల్‌లో సమస్యలు చెప్పకోవడానికి అవకాశం ఇవ్వని డీపీఓ
- అమడాలలో రుణమాఫీపై రైతుల ధ్వజం
- 477 పంచాయతీలు, 177 వార్డుల్లో జన్మభూమి పూర్తి

ఉక్కిరిబిక్కిరి..!


పాండవగల్ ముఖద్వారం వద్ద అధికారులను, నేతలను అడ్డుకుంటున్న గ్రామస్తులు


ఆస్పరి: కారుమంచిలో సమస్యలపై సోమిశెట్టిని ప్రశ్నిస్తున్న గ్రామస్తులు

కర్నూలు(అగ్రికల్చర్):

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమంలో ప్రజల నిరసనలు, నిలదీతలతో అధికారులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. మరోవైపు ఉదయం జన్మభూమి సభలు, సాయంత్రం ముఖ్యమంత్రి ప్రసంగం వినడానికి జనాలు రాకపోవడంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు. దేవనకొండ మండలం తెర్నేకల్ గ్రామసభలో డీపీఓ సమస్యలు చెప్పుకునేందుకు అవశాం ఇవ్వకపోవడంతో గ్రామస్తులు ఆమెపై మండి పడ్డారు. శనివారం జరిగిన గ్రామ సభల్లో రుణమాఫీ తదితర అంశాలపై రైతులు అధికారులను నిలదీశారు. ఇప్పటి వరకు 477 పంచాయతీలు, 177 మున్సిపల్ వార్డుల్లో గ్రామ సభలు పూర్తి చేశారు. ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి, జిల్లా కలెక్టర్ సత్యనారాయణ, ఎంపీ బుట్టా రేణుక కోడుమూరు మండలం ప్యాలకుర్తిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా జన్మభూమి కార్యక్రమంలో ప్రజా సమస్యలు వెల్లువెత్తుతున్నాయి. ఆన్‌లైన్‌లో నమోదు చేసినవే ఇప్పటికే 50 వేలకు పైగా ఉండగా... చేయనివి భారీగానే ఉన్నట్లు సమాచారం.


వేంపెంటలో అధికారులను చుట్టుముట్టిన రైతులు


- గ్రామం మద్యలో మద్యం షాపు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ఓర్వకల్ మండలం నన్నూరులో జరిగిన గ్రామసభను గ్రామస్తులు, సీపీఎం కార్యకర్తలు అడ్డుకున్నారు. గ్రామం మీదుగా పోయిన హైవేకు ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని పట్టుబట్టారు.మద్యం షాపుపై వారం రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని ఎక్సైజ్ అధికారులు హామీ ఇవ్వడంతో అందోళన సద్దుమణిగింది.
- చెరువు దురాక్రమణ, హౌసింగ్, ఉపాధి బిల్లులు, పింఛన్లు, రేషన్ కార్డులు అందకపోవడంపై ఆదోని మండలం పాండవగల్లు గ్రామస్తులు అధికారులను నిలదీశారు.
- దేవనకొండ మండలం తెర్నేకల్‌లో జరిగిన జన్మభూమి డీపీఓ పార్వతి తీరుతో అస్తవ్యస్తంగా మారింది. మధ్యాహ్నం 12 గంటలకు సభకు హాజరైన డీపీఓ గంటన్నరకు పైగా మాట్లాడటం ప్రజలకు విసుగు తెప్పించింది. దీంతో వారు డీపీఓ ప్రసంగాన్ని అడ్డుకున్నారు. ఈక్రమంలో వారి మధ్య వాగ్వాదం జరిగింది. మొత్తం మీద డీపీఓ తీరు వివాదాస్పదంగా మారింది.
- కోవెలకుంట్ల మండలం అమడాలలో రైతులు అరకొర రుణమాఫీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అన్ని అర్హతలు ఉన్నా... అడిగినవన్ని ఇచ్చినా రుణాలు మాఫీ కాలేదని, చంద్రబాబు మాటలు నమ్మి నిండా అప్పుల్లో కూరుకుపోయామని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు
- పాములపాడు మండలం వేంపెంటలో మొక్కజొన్న కొనుగోళ్లకు సంబంధించి డబ్బు చెల్లించకపోవడంపై రైతులు అధికారులను నిలదీశారు. నాలుగైదు రోజుల్లో డబ్బు రైతుల ఖాతాల్లో జమయ్యేలా చూస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు.
- శ్రీశైలం మండలం సున్నిపెంటలో జరిగిన గ్రామసభలో గిరిజన సలహా మండలి సభ్యుడు ప్రతిపక్ష నేతపై విమర్శలు చేయడం ప్రజలకు ఆగ్రహాన్ని తెప్పించింది. ఇది ప్రభుత్వ కార్యక్రమమా.. రాజకీయ పార్టీ కార్యక్రమమా అంటూ ప్రజలు ప్రశ్నించారు.
- సమస్యలు పరిష్కరించాలని జన్మభూమి గ్రామసభ(నాలుగు సార్లు)ల్లో దరఖాస్తు చేసుకున్నా ఏ సమస్య పరిష్కారం కాలేదని ఉడా చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లును కారుమంచి గ్రామస్తులు నిలదీశారు. పింఛన్లు, రేషన్‌కార్డులు, ఇళ్లు, ఉపాధి జాబ్ కార్డులు కోసం దరఖాస్తు చేసుకుని విసిగిపోయామని, సమస్యలు ఎక్కడ పరిష్కరించారో చెప్పాలని ప్రశ్నించారు. చివరకు ఆయన వేరే కార్యక్రమం ఉందంటూ మధ్యలోనే వెళ్లిపోయారు.

ప్యాలకుర్తిలో మణిగాంధీకి సెగ


ప్యాలకుర్తిలో ఎమ్మెల్యే మణిగాంధీ ప్రసంగాన్ని అడ్డుకుంటున్న ప్రజలను తోసివేస్తున్న పోలీసులు

కోడుమూరు రూరల్ : గెలిచి నాలుగేళ్లవుతున్నా గ్రామానికి ఏం చేశావంటూ కోడుమూరు మండలం ప్యాలకుర్తి వాసులు ఎమ్మెల్యే మణిగాంధీని నిలదీశారు. గ్రామంలో శనివారం జన్మభూమి సభకు డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి, ఎంపీ బుట్టా రేణుక, జిల్లా కలెక్టర్ సత్యానారాయణ తదితరులు హాజరయ్యారు. మణిగాంధీ ప్రసంగిస్తుండగా ప్యాలకుర్తి వాసులు ఒక్కసారిగా అడ్డుకున్నారు. ఇన్నాళ్లూ ఇచ్చిన హామీలు చాలని, ఇప్పటిదాకా ఏమి చేశారో చెప్పాలని ప్రశ్నల వర్షం కురిపించడంతో ఆయన మధ్యలోనే ప్రసంగాన్ని ఆపేశారు. గ్రామంలో నీటి సమస్య తీవ్రంగా ఉందని, నిత్యం డబ్బు పెట్టి కొనాల్సి వస్తోందని గ్రామస్తులు వాపోయారు.

వ్యక్తి దుర్మరణం



నందికొట్కూరు: మండలంలోని బ్రాహ్మణకొట్కూరు–గార్గేయపురం మధ్య కర్నూలు–గుంటూరు ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి.. శనివారం రాత్రి నందికొట్కూరు వైపు నుంచి కర్నూలు వస్తున్న బైక్‌ను కర్నూలు వైపు నుంచి వస్తున్న ఏపీ 21, టీబీ 0432 నంబరు గల ఆటో ఢీ కొట్టింది. ఘటనలో చాకలి వెంకటేశ్వర్లు(41) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. డ్రైవర్ ఆటోను వదిలేసి పరారైనట్లు బ్రాహ్మణకొట్కూరు హెడ్‌కానిస్టేబుల్ సుబ్బారావు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని చెప్పారు.

8కి చేరిన కొత్తపేట మృతులు

–బళ్లారిలో ఆస్పత్రిలో స్రవంతి మృతి


స్రవంతి(ఫైల్)

హొళగుంద: ఆస్పరి మండలం చిన్నహోతూరు సమీపంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదం మృతుల సంఖ్య 8కి చేరింది. ఘటనలో తీవ్రంగా గాయపడి బళ్లారిలో చికిత్స పొందుతున్న కొత్తపేటకు చెందిన స్రవంతి(9) కోలుకోలేక మృతి చెందింది. కొత్తపేటకు చెందిన కూలీలు తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లా దొర్లిపాడుకు వలస వెళ్లి ఈ నెల 3న స్వగ్రామం వస్తుండగా మినీ టిప్పర్ బోల్తాపడి ఏడుగురు(నారాయణ, గోవిందమ్మ, కోసిగి నరసమ్మ, బోయ ఈరమ్మ, బళ్లారి శేకమ్మ, బోయ చిన్న మంగమ్మ) మృతి చెందిన సంగతి తెలిసిందే. ఘటనలో తీవ్రంగా గాయపడిన నారాయణ భార్య సుంకమ్మ, కూతురు స్రవంతితో పాటు గ్రామానికి చెందిన శేకన్న పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని కర్నూలు నుంచి బళ్లారి ఓపీడీకి తరలించారు. చికిత్స ఫలించకపోవడంతో స్రవంతి శనివారం ఉదయం మృతి చెందింది. మధ్యాహ్నం ఆమె మృతదేహం గ్రామానికి రావడంతో కుటుంబసభ్యులు, బంధువులతోపాటు గ్రామస్తుల్లో దుఃఖం కట్టలు తెచ్చుకుంది. సర్పంచ్ తిమ్మయ్య, గ్రామపెద్దలు పక్కీర, మల్లయ్య మృతురాలి కుటుంబసభ్యులను ఓదార్చి అంత్యక్రియలు పూర్తి చేశారు.

త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

స్టీరింగ్ విరగడంతో అదుపుతప్పిన బస్సు


పత్తి పొలంలోకి దూసుకెళ్లిన బస్సు

ఆస్పరి: ఆర్టీసీ డ్రైవర్ చాకచక్యంతో పెను ప్రమాదం తప్పింది. వివరాలిలా ఉన్నాయి.. పత్తికొండ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు శనివారం 84 మంది ప్రయాణికులతో ఎమ్మిగనూరు నుంచి పత్తికొండకు బయలుదేరింది. కారుమంచి దాటిన తరువాత జోగి ఆంజినయ్య పొలం సమీపంలో ఉన్న కల్వర్టు వద్దకు రాగానే బస్సు స్టీరింగ్ విరిగిపోయింది. అప్రమత్తమైన డ్రైవర్ రాయప్ప కల్వర్టు గుంతలోకి కాకుండా కల్వర్టు దిమ్మెవైపు బస్సును తిప్పాడు. బస్సు కల్వర్టు దిమ్మెను ఢీకొనడంతో ముందు చక్రాలు రెండు ఊడిపోయాయి. బస్సు అలాగే ముందుకు దూసుకెళ్లి పత్తిపొలంలో ఆగిపోయింది. ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడడంతో ప్రయాణికులందరూ ఊపిరిపీల్చుకున్నారు. అనంతరం ప్రయాణికులు ఆటోల్లో వారి గ్రామాలకు వెళ్లిపోయారు. డ్రైవర్‌ను కారుమంచి గ్రామస్తులు అభినందించారు.

మహిళపై భర్త హత్యాయత్నం

శిరివెళ్ల: గుంప్రమాన్‌దిన్నెలో ఓ మహిళపై భర్త హత్యాయత్నం చేశాడు. ఎస్‌ఐ సుధాకరరెడ్డి వివరాల మేరకు..గుంప్రమాన్‌దిన్నెకు చెందిన శేషమ్మకు టంగుటూరుకు చెందిన నాగసుబ్బరాయుడుతో 20 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి నలుగురు పిల్లలున్నారు. అయితే నాగసుబ్బరాయుడు పదేళ్ల నుంచి మద్యానికి బానిసై డబ్బు కోసం భార్యను వేధించేవాడు. ఈక్రమంలో ఆమె భర్త వేధింపులు భరించలేక నెల క్రితం పుట్టింటికి వచ్చింది. శుక్రవారం అర్ధరాత్రి దాటాక ఇంటికి వచ్చిన భర్త ఆమెపై కత్తితో డాడి చేసి పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

యువకుడికి దేహశుద్ధి

ఆదోని టౌన్: పట్టణంలోని హావన్న పేట సర్కిల్‌లో శనివారం గుర్తు తెలియని యువకుడు అనుమానాస్పదంగా తిరుగుతుండడంతో పిల్లలను ఎత్తుకెళ్లడానికి వచ్చాడని స్థానికులు అతడికి దేహశుద్ధి చేశారు. అనంతరం త్రీ టౌన్ పోలీసులకు అప్పగించారు. ఎస్‌ఐ విజయ్‌కుమార్‌ను సంప్రదించగా... యువకుడి నుంచి వివరాలు సేకరిస్తున్నామని చెప్పారు.

పోలీసుల అదుపులో రాజస్థాన్ దొంగల ముఠా!

కర్నూలు : రాజస్థాన్‌కు చెందిన దొంగలను నంద్యాల పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. మూడు రోజుల క్రితం నంద్యాల శివారులో అనుమానాస్పదంగా సంచరిస్తుండడంతో బ్లూ కోట్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. పట్టుబడిన వారు కొంతకాలంగా నంద్యాలలోని ఓ లాడ్జిలో తిష్ట వేసి భారీగా చోరీలకు పాల్పడినట్లు సమాచారం. బ్లూ కోట్స్ సిబ్బంది ఇద్దరిని అదుపులోకి తీసుకోగా వారి సమాచారం మేరకు లాడ్జిలో ఉన్న మరొకరిని పట్టుకుని నంద్యాల తాలూకా పోలీసులు విచారణ జరుపుతున్నట్లు తెలుస్తోంది. పోలీసు ట్యాబ్‌లలో పొందుపరిచిన అంతర్‌రాష్ట్ర దొంగల వివరాల ఆధారంగా వీరి వేలిముద్రలను ఆధార్ కార్డుతో అనుసంధానం చేయగా, చిత్తూరు, కర్నూలు జిల్లాల్లో 50కి పైగా దొంగతనాలు చేసినట్లు పోలీసు విచారణలో అంగీకరించినట్లు సమాచారం. కర్నూలు నాల్గవ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో మొదటి విడత ఐదు ఇళ్లు, రెండో విడత ఒక ఇంట్లో తుపాకులతో బెదిరించి దొంగతనాలకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఆయా కేసుల్లో వీరి పాత్ర ఉందా అనే కోణంలో విచారణ జరుపుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం సీసీఎస్ పోలీసులు ఈ భారీ దోపిడీ కేసుల దర్యాప్తులోభాగంగా ఇప్పటికే సుమారు మూడు రాష్ట్రాల్లో గాలిస్తున్నారు. తాజాగా రాజస్థాన్ దొంగల ముఠా నంద్యాలలో పట్టుబడటంతో వారి పాత్రపై కూడా దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

కర్నూలు : కర్నూలు రైల్వేస్టేషన్ సమీపంలోని స్విమ్మింగ్ పూల్ దగ్గర రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందారు. శనివారం ఉదయం రైల్వే ఎస్‌ఐ శ్రీనివాసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. సుమారు 60 ఏళ్లుండి 5.3 అడుగుల ఎత్తు, తెల్ల గడ్డం, నలుపు, తెలుపు వెంట్రుకలు ఉన్నాయి. తెల్లషర్టు, తెల్ల పంచ ధరించాడు. కుడి చేతికి చాకలి నాగన్న, భీమవరం అనే పచ్చబొట్టు ఉంది. శుక్రవారం రాత్రి రైలు ఢీకొట్టి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఆచూకీ తెలిసినవారు కర్నూలు రైల్వే పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్‌ఐ సూచించారు.

ప్రజా సంకల్ప యాత్ర

Praja Sankalpa Yaatra

సంకల్పసిద్ధిరస్తు


కల్లూరు శివారులో జగన్‌ను ఆశీర్వదిస్తున్న వేదపండితులు

ఇబ్బందుల పాలు కావొద్దు


పాడిరైతు కష్టం తెలుసుకుంటూ..

మామయ్య దీవెన


శ్రీనివాసపురంలో చిన్నారిని ఆప్యాయంగా ఎత్తుకుని ముద్దాడుతున్న జగన్‌మోహన్‌రెడ్డి

కదిలిన జగన్ దండు


సంకల్పయాత్రలో మేము సైతం అంటూ..

నీ సంకల్పానికి రైట్..రైట్


కల్లూరు శివారులో జగన్‌తో ఆర్టీసీ డ్రైవర్ కరచాలనం

నీ రాక కోసం


ఎదురు చూపు : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాక కోసం

కేరింత


యువజోరు : కల్లూరులో జగనన్నకు హాయ్

అదిగో రాజన్న బిడ్డ


ఆనందకేళి : మిద్దెపై నుంచి జననేతన



సంకల్పానికి సలాం

ముస్లింలనుద్దేశించి ప్రసంగిస్తున్న జననేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి




ప్రగతి రథానికి బాసట : ఆడపడుచుల తోడుగా..


పెల్లుబికిన ఆగ్రహం : పరీక్షలు నిర్వహించలేదని జననేతతో కలిసి ప్లకార్డులు ప్రదర్శిస్తున్న డీఎడ్ విద్యార్థినులు


విరిసిన ఆనందం : తమ అభిమాన నేత కోసం పూలు చల్లి ఎదురు చూస్తున్న అక్కాచెల్లెమ్మలు


జన తోరణం..


మా దేవుడు నువ్వు..





ు చూస్తూ..

• మళ్లీ రా అన్నా..



తీరిన ముచ్చట : తమ అభిమాన నేతకు అభివాదం చేస్తూ..

• ఆత్మీయ అభివాదం



టాటా : జననేతకు వీడ్కోలు పలుకుతూ..

చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని కల్లూరులో జరిగిన ముఖాముఖి కార్యక్రమానికి హాజరైన ముస్లింలు



శక్తినంతా కూడగట్టుకుని.. లేని సత్తువ తెచ్చుకుని.. వృద్ధాప్యాన్ని పక్కనబెట్టి.. అవ్వాతాతలు కదిలి వస్తున్నారు.. మనవడ్ని చూడాలని.. దీవెనలందించాలని.. జీవిత చరమాంకంలో పింఛను ఆసరా ఇచ్చిన రాజన్న బిడ్డకు సంఘీభావం తెలపాలని..

బాబు వస్తేనే జాబు అన్న మాటలు నమ్మి మోసపోయిన నిరుద్యోగ యువతలో ఆగ్రహం పెల్లుబుకుతోంది. కొత్తవి దేవుడెరుగు ఉన్న ఉద్యోగాలనూ ఊడబెరుకుతున్న టీడీపీ సర్కారు తీరుపై నమ్మకం పూర్తిగా సడలిపోయింది.
ఈ రాష్ట్ర సారథ్యానికి జననేత రావాలని వారంతా సంకల్పిస్తున్నారు..
అందుకే జగన్ సంకల్పయాత్రకు జై కొడుతున్నారు.

బిడ్డల్ని చదివించడానికి అష్టకష్టాలు పడుతున్న తల్లిదండ్రుల్లో 'నవరత్నాలు' కొత్త ఆశల వెలుగుల్ని నింపాయి. ఈ హామీనిచ్చిన జగనన్న స్వయంగా తమ పల్లెకు నడచి వస్తున్నాడని తెలిసి పనులన్నీ పూర్తిచేసుకుని అడుగులో అడుగేస్తున్నారు. ప్రజాసంకల్పం నెరవేరాలని జననేతను అనుసరిస్తున్నారు.

వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్రకు రోజురోజుకూ జనస్పందన విశేషంగా పెరుగుతోంది. పల్లెలన్నీ పాదయాత్రలో మేము సైతమంటూ పాలుపంచుకుంటూ విపక్ష నేతకు మద్దతు పలుకుతున్నాయి. జగన్ పాదయాత్ర శనివారం పుంగనూరు నియోజకవర్గంలో దిగ్విజయంగా కొనసాగింది.





• జీవిత చక్రం



కుమ్మరి చక్రాన్ని ఆసక్తిగా పరిశీలిస్తూ..

• చెరగని జ్ఞాపకం



సంతోష సెల్ఫీ : అన్నతో ఆప్యాయంగా సెల్ఫీ దిగుతున్న చెల్లెమ్మ

• ఏమైంది తల్లీ



చల్లావారిపల్లె వద్ద అంధురాలితో మాట్లాడుతున్న జగనన్న

• ఆత్రుత



శ్రీనివాసపురంలో ట్రాక్టర్ పైకెక్కి ఎదురు చూస్తున్న అభిమానులు

• నేనున్నానని



చల్లావారిపల్లె వద్ద అవ్వాతాతలను ఆప్యాయంగా పలకరిస్తూ..

• మీకు అండగా ఉంటా..



భరోసా : అన్నతో కష్టాలు పంచుకుంటున్న అక్కాచెల్లెమ్మలు

• అధైర్యమొద్దు



ఏడ్వకమ్మా : కష్టాలు తెలియజేస్తూ..

కడదాక జగనన్న వెంటే..



ఇచ్ఛాపురం వరకు జగనన్నతోనే.. ప్రజా సంకల్పయాత్రలో మేము సైతం అంటూ పలువురు భాగస్వాములవుతున్నారు. ఇందులో వృద్ధులు, దివ్యాంగులు ఉండడం పలువుర్ని ఆలోచింపజేస్తోంది. అనంతపురానికి చెందిన సాకే ఆంజనేయులు (31), జి రోజా (26) దివ్యాంగులు. వీరు అనంతపురం నుంచి మూడు చక్రాల బండిలో పుంగనూరు నియోజకవర్గం సదుం మండలంలోని గాండ్లపల్లెకు చేరుకున్నారు. అక్కడి నుంచి ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో కలిసి పాదయాత్ర ప్రారంభించారు. ఇచ్ఛాపురం వరకు తమ అభిమాన నేతతో కలిసి పాదయాత్ర సాగిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

– బి.కొత్తకోట

క్రీడాకారులకు అండగా ఉండాలి



'అన్నా.. చదువుకుని ఆటల్లో బాగా రాణిస్తా ఉండే క్రీడాకారులకు అండగా నిలబడి మీరు భరోసా ఇవ్వాలి. మీ మాట కోసం క్రీడాకారులు ఆశగా ఎదురు చూస్తా ఉండారు..' అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.ఇమామ్ కోరారు. పుంగనూరు నియోజకవర్గంలోని చల్లావారిపల్లె సమీపంలో జననేతను కలిసి క్రీడాకారుల కష్టాలు తెలియజేశారు. వారికి అండగా ఉండాలని కోరారు.

– చిత్తూరు అర్బన్

నా బిడ్డకు ప్రాణభిక్ష పెట్టండి సామి



'సెట్టంత కొడుకయ్యా.. ఇప్పటికే రెండు సార్లు ఆపరేషన్లు చేయించినాం. అయినా వాడి పరిస్థితి మార్లేదు. మీరే ఆదుకోవాలి. నాబిడ్డకు ప్రాణభిక్ష పెట్టాలి సామీ..' అంటూ పుంగనూరు నియోజకవర్గంలోని చల్లావారిపల్లె పంచాయతీ శ్రీనివాసపురానికి చెందిన ఎం.రత్నమ్మ కోరారు. ప్రజాసంకల్పయాత్రలో జననేతను కలిసిన ఆమె తన కుమారుడు ఆంజనేయుల్ని చూపించారు. 21 ఏళ్ల వయస్సున్న కొడుకుకు తలలో ఓ గడ్డ ఉందని.. రెండు సార్లు ఆపరేషన్లు చేయించినా ఫలితం లేకుండా పోతోందన్నారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించడానికి తమ వద్ద అంత డబ్బుల్లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంజనేయులకు మెరుగైన వైద్య సేవలందించడానికి వెంటనే చర్యలు చేపట్టాలని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన సిబ్బందిని ఆదేశించారు.

టూరిజం..ప్రయివేటిజం



'రాష్ట్ర టూరిజం శాఖను ప్రైవేటుపరం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కుట్ర పన్నుతున్నారని' ఆ శాఖ ఉద్యోగుల సంఘం నాయకులు ఆరోపించారు. 2014 ఎన్నికలకు వెళ్లకమునుపు అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తామని చెప్పిన తెలుగుదేశం పార్టీ.. నాలుగేళ్లు కావస్తున్నా ఇప్పటి వరకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలేదన్నారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా చిత్తూరు జిల్లాలో పాదయాత్ర చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాష్ట్ర టూరిజం అభివృద్ధి సంస్థ ఉద్యోగుల సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందచేశారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Automobiles

DRIVING SCHOOL

■ మహిళలకు శుభవార్త! ఫ్రెండ్స్ డ్రైవింగ్ స్కూల్, కర్నూలు నగరంలో 2 వీలర్ శిక్షణ లేడీ ట్రైనర్ ద్వారా 9 సం॥లు అనుభవం గల మహిళ ద్వారా శిక్షణ ఇవ్వబడును. ఆషా–79972 71644, 79970 88037. [L-700562]

VEHICLE SALE

■ SALE - A Brand New-2016 Model Eicher Body Type Bag Cement Vehicles-Reg. In Andhra Pradhesh. Ct: 9912395688. [IA-0029]

Education

PG DISTANCE & EVENING COLLEGE

■ M.SC-MATHS, STATISTICS, PSYCHOLOGY, COMPUTER, IT, BOTANY, ZOOLOGY, BIOTECH, CHEMISTRY, BLISC, LLM, MBA, M.COM, MA, MCA, PG DIPLOMA, శ్రీ విజయదుర్గ డిగ్రీ కళాశాల, కో–ఎడ్యుకేషన్, 83094 04825, KNL. [L-603994]

D.ED SEATS

■ D.Ed అడ్మిషన్స్ కొరకు 2016–18 అడ్మిషన్లు కలవు. D.Ed సీట్లు మేనేజ్ మెంట్ కోటాలో కలవు. కొద్ది సీట్లు మాత్రమే కలవు. 90598 60817, 77029 66308. [L-688042]

DISTNCE EDUCATION

■ M.Sc Maths, Statistics, Computer, IT, Psychology, LLM, M.A., (Eng., Soc.) M.Com, MCA, MLIS, B.Com, BBA, BLIS. (10th / ఇంటర్ P/F) నాగార్జున యూనివర్సిటీ, గ్లోబల్ టెక్నో కంప్యూటర్ ఎడ్యుకేషన్, బళ్ళారి చౌరస్తా, నిర్మల్ నగర్, కర్నూలు 98857 77002. [L-700567]

COMPUTER EDUCATION

■ NIZAMMS (ISO Certified) : M.S. Office, DTP, Tally, Photoshop, C,C++, Java, Oracle, Hardware etc. Join NIZAMMS for the Best Computer Education. Near Raj Theatre, KNL. 98661 19944, 248444. [L-603978]

■ కేవలం Exam ఫీజుతో ఉచిత కంప్యూటర్ శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం. M.S.Office, DTP, Tally, Hardware, 'C'. ఈ రోజే సంప్ర: NICE COMPUTER EDUCATION, శ్రీరామ థియేటర్ ప్రక్కన, కర్నూలు. సెల్: 93968 61308. [L-700554]

TET / DSC హింది కోచింగ్

■ భవిత + మధీనా TET / DSC హిందీ కోచింగ్ సెంటర్. అన్ని సబ్జెక్టులు హిందీలో బోధించబడును. TET పాసైనవారు మాత్రమే DSC కి అర్హులు. గాంధీనగర్, కర్నూలు. సెల్: 93912 34134, 94407 38608. [L-603983]

SPOKEN ENGLISH

■ NIZAMMS. ISO Certified English Training Institute. స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్ & గ్రామర్ for all Competitive Exams. Near Raj Theatre, KNL. 98661 19944. [L-603977]

ADMISSIONS

■ 10th పాస్ అయిన వారికి D.E.H.M. డిప్లొమా ఇంటర్ (ఎనీ గ్రూప్) పాస్ అయిన వారికి B.E.M.S. బ్యాచిలర్ E.H. మెడికల్ కోర్సులు కలవు. సంప్ర : 7661074143, 9398359238. [A-3910]

Real Estate

■ ఇండ్లు, పొలాలు, ఖాళీ స్థలాలు, కమర్షియల్ స్పేస్, ప్లాట్లు అమ్మదలచిన మరియు కొనదలచిన వారు సంప్ర: కర్నూలు. సెల్: 91103 61586. [L-700528]

■ కొత్త బస్టాండుకు దగ్గరలో వాయిదా పద్ధతిలో షాపులు అమ్మకానికి కలవు & కర్నూలుకు అతి సమీపంలో ఓపన్ ప్లాట్లు వాయిదాల పద్ధతిలో కలవు. గుత్తి పెట్రోల్ బంక్ నుండి 3 కి.మీ దూరంలో గేటెడ్ కమ్యూనిటీ హౌసెస్ కలవు. 33x40, బ్యాంక్ లోన్ కలదు. క్రిష్ణమూర్తి–95330 49765. [L-700548]



■ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న కర్నూలు సిటీలో సరసమైన ధరలలో ప్లాట్లు, ఇండ్లు, భూములు కొనాలన్నా, అమ్మాలన్నా సంప్ర: J.Y. శాస్త్రి – 96762 11033. [L-688047]

PLOT FOR SALE

■ కర్నూలు–నంద్యాల హైవే @ ఓర్వకల్లు దగ్గర DTCP అప్రూవల్ 5 ప్లాట్లు, రోడ్డు ఫేసింగ్ (23 సెంట్లు) ఒక సెంటు ధర 85,000/– ఫిక్స్‌డ్. 90000 12411, 99481 11099. [L-603968]

■ 1 సెంటు 3,20,000/– మాత్రమే. కర్నూలు సిటి మున్సిపాలిటి పరిధిలో నందికొట్కూరు రోడ్డుకు కమ్మ సంఘం వెనుక చుట్టూ ఇండ్ల మధ్యలో 30x50 సైజు ప్లాట్లు కలవు. 90003 72379 [L-700569]

■ 10 సెంట్లు తూర్పుకు 80 అడుగుల పొడవు, 60 అడుగుల రోడ్డు కర్నూలు నడిబొడ్డున బుధవారపేటలో 23, 24 నెంబర్ ప్లాట్లు అమ్మబడును. మంచి నీటి బోరు 6 1/2" వున్నది. 94929 43527, 98669 84077. [L-700537]

■ 2.5 సెంట్ల ప్లాటు రూ. 1,66,000/– మాత్రమే. కర్నూలు ఓర్వకల్లు దగ్గర నంద్యాల రోడ్డులో ఎయిర్ పోర్టు, సోలార్ ప్రాజెక్టు మధ్యలో వెలసిన శ్రీ ఆంజనేయ ఎస్టేట్ వారి జయలక్ష్మి నగర్‌లో ప్లాట్లు కలవు. 97015 93238. [L-688049]

■ శ్రీసాయి అమృత కాలనీ – 2: ఎయిర్‌పోర్ట్, ఉర్దూ యూనివర్సిటీ, సోలార్ హబ్, జైరాజ్ ఇస్పాత్ స్టీల్ పరిశ్రమ మొదలగు వాటితో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ ప్రాంతం నందు హైవే నుండి సోలార్ ప్రాజెక్ట్‌కు వెళ్లే దారిలో రోడ్డుకు ఆనుకొని 2.75 సెంట్ల ప్లాట్లు కేవలం రూ. 1,70,000/– లలో అమ్మకమునకు కలవు. 99853 43829. [L-700521]

■ ప్లాట్లు... ప్లాట్లు... ప్లాట్లు.. కొనబడును. అమ్మబడును. కొనిచ్చి అమ్మబడును. గవర్నమెంట్ ఎంప్లాయిస్‌కు EMI కలదు. DTCP అప్రూవల్ ప్లాట్లకు మాత్రమే బ్యాంక్ లోన్ కలదు. సెల్: 81796 09214. [L-700552]

FLAT FOR SALE

■ లక్ష్మీ వల్లబ రెసిడెన్సీ తూర్పు ఫేసు, ఫ్లాట్ నెం. 402, 2 బెడ్ రూం అమ్మబడును. శ్రీలక్ష్మి స్కూల్ ప్రక్కన, రోడ్ నెం. 1, వెంకటరమణ కాలనీ, కర్నూలు. సెల్: 98851 52323. [L-688018]

■ శ్రీ సాయిబాబా అపార్ట్‌మెంట్స్‌లో కేవలం 7 లక్షలకే & 8.5 లక్షలకే సింగిల్ బెడ్‌రూమ్ ఫ్లాట్స్, కమ్మ సంఘం ఫంక్షన్ హాల్ వెనుక, నందికొట్కూరు రోడ్డు, కర్నూలు. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. 93934 84865. [L-688563]

■ 2&3 Bed Room Delux Indi-pendent Flats @ A.Camp & Near Birla Guest House, Kurnool. Contact: 73865 13577, 97040 57639. [L-688702]

HOUSE FOR SALE

■ నందికొట్కూరు రోడ్ నందు గోపి ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ వారి శ్రీ కైలాసగిరి హోమ్స్ నందు డుప్లెక్స్ & ఇండిపెండెంట్ హౌసెస్ తక్కువ ధర, ఎక్కువ నాణ్యతతో అందిస్తున్నాము. 88863 23421 [L-603998]

మిగతా 11 లో

'సాక్షి' హెల్త్ కేర్



CHEST PHYSICIAN

■ డా॥ శివక్రిష్ణ .K MBBS, MD, (Chest) ఊపిరితిత్తుల వ్యాధుల నిపుణులు & అలర్జి స్పెషలిస్టు. శ్రీ శ్వాస చెస్ట్ & అలర్జి స్పెషాలిటీ క్లీనిక్, 3వ లైను, ఎన్.ఆర్.పేట, కర్నూలు. 97007 16443. [L-688713]

KIDNEY SPECIALIST

■ డా॥ పి.ఎల్.వెంకటపక్కిరెడ్డి MD, DM మూత్రపిండ వ్యాధి నిపుణులు, బిపి, షుగర్, సంబంధిత కిడ్నీ వ్యాధులు, కిడ్నీలో రాళ్ళు, కిడ్నీ మార్పిడి, ఆరోగ్యశ్రీ ద్వారా డయాలసిస్ నెఫ్రోప్లస్ చేయబడును. సంప్రః స్మరణ్ కిడ్నీకేర్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. 81066 51292. [L-688046]

CARDIOLOGIST

■ డా॥ కె.శశివర్ధన్ రెడ్డి MBBS, D.Cardio (PGDCC) గుండె వ్యాధి నిపుణులు. సంప్ర: వేళలు. ఉ॥ 10 నుంచి రా॥ 8 గం॥ల వరకు. అమ్మ హాస్పటల్, మాధవ నగర్, నంద్యాల రోడ్డు, కర్నూలు. 08518–272379, 273251 [L-700576]

GENERAL & LAPAROSCOPIC SURGEON

■ డా॥ జవాద్ హుస్సేన్, MBBS, MS, (Gen.) FAGE (Manipal), FICS, FMAS. స్పెషాలిటీస్ ల్యాప్రోస్కోపిక్ సర్జరీ, డయాబెటిక్ ఫుట్ కేర్, పైల్స్ మొ॥ సంప్ర: S.J. హాస్పిటల్, సుంకేసుల రోడ్డు, కర్నూలు. సెల్: 98492 17882. [L-688721]

■ ★ Dr. M.D. జిలానీ M.S. Prof. థైరాయిడ్, హెర్నియా, వరిబీజం, పిత్తాశయం, అపెండెక్స్, మొలలు మొ॥. ★ డా॥ఫెహమీనా, (M.D.) గర్భిణి & స్త్రీ వ్యాధి నిపుణులు. K.G.N. హాస్పిటల్, K.V.R. గార్డెన్, కర్నూలు. 94417 64542. [L-688558]

■ EHS ద్వారా అన్ని రకముల శస్త్ర చికిత్సలు మరియు డా॥ NTR వైద్యసేవ – ఆరోగ్యశ్రీ ద్వారా హెర్నియా, థైరాయిడ్ ఆపరేషన్‌లు ఉచితంగా చేయబడును. సంప్ర: విజయ హాస్పటల్, రెవెన్యూ కాలనీ, కర్నూలు. 94945 16163, 08518 – 271009. [L-700577]

■ Dr. T. త్రినాథ్ MBBS, MS (Surgery) FAMS, FICS జనరల్ సర్జన్ మరియు ల్యాప్రోస్కోపిక్ సర్జన్ నిపుణులు, అపెండెక్స్, హెర్నియా, పిత్తాశయం రాళ్లు మొ॥ చూడబడును. సంప్ర: వేళలు. ఉ॥ 10 నుంచి రా॥ 8 గం॥ల వరకు, అమ్మ హాస్పిటల్, మాధవ నగర్, నంద్యాల రోడ్డు, కర్నూలు. 08518–272379, 273251 [L-700578]

ACUPUNCTURE

■ డా॥ ఎస్.నూర్ అహమ్మద్ (ACU) PRDAT, ప్రాక్టీషనర్స్, గ్యాస్ ట్రబుల్, కీళ్ళ నొప్పులు, సయాటిక, చర్మవ్యాధులు, పైల్స్, ఎత్తు పెరగడం మొ॥. Hijama & కప్పింగ్ థెరపి, కృష్ణానగర్, SBH ప్రక్కన, కర్నూలు. 94906 01837. [L-700575]

PHYSICIAN

■ డా॥కె.చంద్రమౌళీరెడ్డి MD, Gen. MED, IDCCM, జనరల్ ఫిజిషియన్, ఫెలో ఇన్ క్రిటికల్ కేర్ మెడిసిన్ 10am-2pm & 5-9pm ప్రతి గురువారం ఫ్రీ షుగర్ చెకప్. సంప్ర: శ్రీ సాయిచంద్ర క్లినిక్, విజయదుర్గ కార్డియాక్ లైన్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. 88970 87874, 08518–230794 [L603973]

ORTHOPEDIC SURGEON

■ డా॥ రాజేష్‌కుమార్, MS, Ortho Fellowship in Joint Replacement Surgery (సన్‌సైన్ హాస్పిటల్ Hyd) విజయ డయాగ్నోస్టిక్స్ దగ్గర, గాయిత్రి ఎస్టేట్ కర్నూలు. 99492 47168. [L-700574]

HOMOEOPATHY

■ డా॥ శ్రీనివాసులు M.D, ఆస్తమా, అలర్జీ, అసిడిటీ, స్పాండిలైటిస్, సయాటిక, మైగ్రేన్, కిడ్నీ స్టోన్స్, సెక్స్ సమస్యలు. జన్యాస్ హోమియోకేర్, మోర్ ప్రక్కన, నంద్యాల రోడ్డు, కర్నూలు. సెల్: 99892 46569. [L-688002]

NEURO

■ డా॥రాజశేఖర్‌రెడ్డి. కె.టి., M.D, (Psychiatry) (Vizag). నరములు & మానసిక వైద్య నిపుణులు. సంప్ర: 10am - 2pm, 5pm - 9pm కాటం న్యూరో సైక్యాట్రి క్లినిక్, విజయ డయాగ్నోస్టిక్ ప్రక్కన, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. 99483 12813. [L-688048]

SKIN

■ డా॥ ఎస్.కొండారెడ్డి, M.D., D.D., చర్మ వ్యాధుల నిపుణులు,ప్రొఫెసర్ (Retd.) క్లినిక్ : అపోలో ల్యాబ్ దగ్గర, 3వ లైను N.R.Peta,కర్నూలు. చర్మవ్యాధులు, HIV / ఎయిడ్స్, సుఖవ్యాధులు, సెక్స్ సమస్యలు చూడబడును. 08518–228666, 89787 66142. [L-688050]

■ డా॥ యం. సుబ్రమణ్య స్వామి, M.D. రాయలసీమలోనే మొట్టమొదటి సారిగా బట్టతలపై ROBOTIC FUE టెక్నిక్ ద్వారా వెంట్రుకలు అమర్చబడును. క్లినిక్: బిర్లాగేట్ బస్‌స్టాప్ ఎదురుగా, గుత్తిరోడ్, కర్నూలు. 98662 37227 / 275507 [L-688562]

AYURVEDIC

■ డా॥ జి.అమర్‌నాథ్ M.D, సయాటిక చర్మవ్యాధులు, పైల్స్, సోరియాసిస్ మొ॥లగు వ్యాధులకు సంప్ర: శ్రీ వెంకటసాయి ఆయుర్వేదిక్ & పంచకర్మ హాస్పిటల్, V.R. కాలనీ, కర్నూలు – 94408 50025. [L-700557]

■ ఆయుర్వేద డాక్టర్‌చే ప్రతిరోజు అన్ని వ్యాధులకు ఉచితంగా చూడబడును. పతాంజలి, ఆయుర్వేద మందులు లభించును. యశ్విని ట్రేడర్స్, ఓల్డ్ బస్ డిపో ఎదురుగా, రాజ్‌విహార్, కర్నూలు. 91823 22903. [L-688727]

■ యోగా ఋషి బాబా రాందేవ్ ఆశీర్వాదంతో అన్ని రకాల వ్యాధులకు ఆయుర్వేద చికిత్స డాక్టర్ కన్సల్టేషన్ ఉచితం సంప్ర: పతాంజలి చికిత్సాలయం,పాత కంట్రోల్ రూం దగ్గర, కొట్ల సర్కిల్, కర్నూలు. 98856 22516, 226641 [L-700530]

■ శృంగార సమస్య శీఘ్రస్కలనం పలుచని వీర్యం, నరాల బలహీనత, అంగం వంకర & స్తంభించకపోవడం, ఈ సమస్యల కోసం మా గులికలు, క్రీమ్ & ఆయిల్ లింగవర్ధక యంత్రం ద్వారా పరిష్కారం పొందండి. 7539880120 [W-688271]

ENDOCRINOLOGIST & DIABETOLOGIST

■ డా॥పి.శ్రీనివాసులు, MD.DM (PGI ఛండీఘర్) రాయలసీమలో సీనియర్ ఎండోక్రైనాలజిస్ట్&షుగర్ వ్యాధి నిపుణులు.వంశీ డయాబెటిక్, ఎండోక్రైన్&మెటర్నిటి సెంర్, విశ్వభారతి హాస్పిటల్ ప్రక్కన. గాయత్రి ఎస్టేట్, కర్నూలు. 229922, 234567, 93933 95515 [L-688561]

■ Dr. G.రాజగోపాల్ M.D,D.M, ఎండోక్రైనాలజీ, ఎండోక్రైనాలజిస్ట్ & షుగర్ వ్యాధి నిపుణులు. సంప్ర: శ్రీ రిధి ఎండోక్రైన్ & డయాబెటిస్ సూపర్ స్పెషాలిటీ క్లినిక్, N.R. పేట, కర్నూలు. 94405 81259, 95533 99402. [L-688557]

E.N.T.

■ డా॥బి.హరిక్రిష్ణారెడ్డి, MBBS, M.S (ENT) చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు. RHINO Plasty and Sutureless Endoscopic Tympano Plasty Specialist. ఉప్పిని ఆర్కేడ్, N.R. పేట, కర్నూలు – 90308 41544. [L-603976]

■ డా॥వి.సుబిన్, M.S (ENT) చెవి, ముక్కు, గొంతు వ్యాధి వైద్య నిపుణులు. ఆధునిక ఎండోస్కోపి సదుపాయం కలదు. సంప్ర: వేళలు. 6pm to 9 pm. అడ్రస్: శ్రీసాయిగణేష్ మెడికల్ స్టోర్స్, మద్దూర్ నగర్, కర్నూలు. 08518–273919. [L-688711]

DENTAL

■ శ్రీ అవధూత రామిరెడ్డి తాత డెంటల్ క్లీనిక్ అన్ని రకాల దంత, నోటి సమస్యలకు అత్యాధునిక దంత వైద్య చికిత్స. డా॥పి.సత్యనారాయణరెడ్డి, BDS, ఉప్పిని ఆర్కేడ్, N.R. పేట, కర్నూలు – 93938 24522. [L-603974]

■ వెంకటరమణ కాలనీ, రోడ్ నెం. 4, కరూర్ వైశ్యా బ్యాంక్ పైన, దంత, నోటి సమస్యలకు అత్యాధునిక దంతవైద్య చికిత్స. శ్రీ సాయిబాలాజీ డెంటల్ క్లీనిక్, డా॥ ఎం. రజనీకాంత్, MDS (OMFP) కర్నూలు. సెల్: 98852 53819. [L-700599]

■ డా॥ టి.రమాదేవి MDS గారి ఆధ్వర్యంలో సూపర్ స్పెషాలిటీ దంతవైద్యశాల నందు అన్ని రకముల దంత సమస్యలకు అత్యాధునికమైన పరికరాలతో మెరుగైన చికిత్స చేయబడును. EHS (Employees Health Scheme) ద్వారా గవర్నమెంటు ఉద్యోగులకు, పెన్షనర్లకు, క్యాష్‌లెస్ దంత వైద్యము మరియు ఫీజు రీయింబర్స్‌మెంటు సౌకర్యం కలదు. విజయ హాస్పటల్, రెవెన్యూ కాలనీ, నంద్యాల రోడ్డు, కర్నూలు. 88865 80088. [L-700532]

THYROID

■ డా॥పి.రాధారాణి, M.D.D.M, ఎండో క్రైనాలజీ & షుగర్ వ్యాధి నిపుణులు. శ్రీసాయి రామ్ ఎండోక్రైన్ డయాబెటిక్ సెంటర్, రెయిన్‌బో హాస్పిటల్ లైన్, ఎన్.ఆర్.పేట, కర్నూలు. 90528 28519. [L-688712]

మానసిక వైద్య నిపుణులు

■ Dr.Hari's, Nuero Mind Clinic మానసిక ఒత్తిడి, డిప్రెషన్, యాంగ్జిటీ, టెన్షన్, మానియా, మతిమరుపు, తెలియని భయాందోళనలు, నిద్రలేమి, సెక్స్ సమస్యలకు సంప్ర: విజయ డయాగ్నోస్టిక్ సెంటర్ దగ్గర, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. 84999 83083. [L-688556]

GYNECOLOGY

■ డా॥కె.కిరణ్మయి MBBS, DGO, గర్భిణీ మరియు స్త్రీ వ్యాధి నిపుణురాలు. అన్ని రకాల వ్యాధులకు, సంతానం లేనివారికి ప్రత్యేక చికిత్స. ఉప్పిని ఆర్కేడ్, N.R. పేట, కర్నూలు – 90308 41544. [L-603975]

■ డా॥ ఎం. మౌనికరజనీకాంత్, MBBS, DNB, OBG. గర్భిణీ మరియు స్త్రీ వ్యాధి నిపుణులు. 10am to 2pm. సంప్ర: రజినీస్ క్లినిక్, పార్కు స్క్వేర్, ఇన్‌కమ్ టాక్స్ ఆఫీసు ఎదురుగా, N.R. పేట, కర్నూలు. 77024 94434. [L-688012]

■ డా॥వి.శ్వేతారెడ్డి M.D., (OBGY) స్త్రీ సంబంధిత వ్యాధులు సంతానలేమి, హై రిస్క్ ప్రెగ్నెన్సీ కేసులు చూడబడును. సంప్ర: వేళలు. ఉ॥ 10 నుండి రా॥ 8 గం॥ల వరకు. అమ్మ హాస్పటల్, మాధవ నగర్, నంద్యాల రోడ్డు, కర్నూలు. 08518–272379, 273251 [L-700579]

■ డా॥కె.అరవింద MBBS, DNB, OBG గర్భిణీ మరియు స్త్రీ వ్యాధి నిపుణురాలు. సా॥5–9 వరకు సంప్రః శ్రీ సాయిచంద్ర క్లినిక్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. 88970 87874, 08518–230794 [L-603972]

CHILDREN & SKIN SPECIALIST

■ డా॥ N. శ్రీనివాసులు రెడ్డి M.D, D.C.H., చిన్న పిల్లలు & చర్మ వ్యాధుల స్పెషలిస్ట్, చందమామ క్లినిక్, Opp బాలాజి నర్సింగ్ హోమ్, N..R. పేట, కర్నూలు. ఫోన్: 08518–225031, సెల్: 98491 46647. [L-688708]

CANCER SPECIALIST

■ డా॥ వై. వెంకటరామిరెడ్డి, M.D.R.T. క్యాన్సర్ వైద్య నిపుణులు. ఓమేగా హాస్పిటల్, నందికొట్కూరు రోడ్డు, వార్తా ఆఫీసు ఎదురుగా, కర్నూలు. 98491 61631. [L-688003]

■ డా॥ బి.రవీంద్ర బాబు. M.S. Mch Surgical Oncology, క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు. (రాయలసీమలో ఏకైక క్యాన్సర్ సర్జన్. సంప్ర: రవీస్ క్యాన్సర్ కేర్, N.R. పేట, శ్రీలక్ష్మి మెడికల్స్ జనరల్స్ పైన, కర్నూలు. 88975 39376. [L-688559]

JOINT REPLACEMENT SURGEON

■ EMPLOYEES HEALTH SCHEME (ఉద్యోగ శ్రీ) ద్వారా "ఉచితంగా" కీళ్ల మార్పిడి ఆపరేషన్లు చేయబడును. డా॥K.N.రవిప్రసాద్, M.S. ORTHO, Fellowship in Joint Replacements (DEPUY), శ్రిత ఆర్థోపెడిక్ సెంటర్, డా॥ W.సీతారాం క్లినిక్ ఎదురుగా, ధర్మపేట రోడ్, కర్నూలు.98852 94636. [L-688560]

10వ పేజీ తరువాయి

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సింది గా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పర్సెంటేజీల కోసమే చంద్రన్న కానుకలు

- సరుకుల్లో లోపించిన నాణ్యత
- మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె: టీడీపీ నేతల పర్సెంటేజీల కోసమే నాణ్యత లోపించిన చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్నట్లు వైఎస్సార్ సీపీ బనగానపల్లె ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆరోపించారు. బనగానపల్లెలోని తన స్వగృహంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డితో కలిసి ఆయన.. శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సంవత్సరం చంద్రన్న కానుకల పంపిణీ కోసం ప్రభుత్వం రూ. 350 కోట్లు ఖర్చు చేయగా.. ఇందులో టీడీపీ నేతలకు పర్సంటేజీ రూపంలో వెళ్లింది ఎక్కువగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫొటో ఉన్న బ్యాగ్ మాత్రం మెరుపులు మెరుస్తున్నదని, పంపిణీ చేసే బెల్లం బూజు పట్టగా, గోధుమపిండి, కందిబేడలు, శనగబేడలు, నెయ్యి నాణ్యత లోపించాయన్నారు. వీటిని ప్రజలు పారవేస్తున్నారని.. ఆ నిధులతో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయవచ్చన్నారు. ప్రచారం కోసమే తప్ప.. చంద్రన్న సరుకులు ప్రజలకు ఉపయోగపడటం లేదని విమర్శించారు.

మార్క్‌ఫెడ్ మేనేజర్‌గా నాగరాజు

సంక్రాంతి తర్వాత కందుల కొనుగోలుకు ప్రత్యేక సెంటర్లు

కర్నూలు(అగ్రికల్చర్): మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్‌గా నాగరాజు శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. మార్క్‌ఫెడ్‌కు సంబంధించి నంద్యాలలోని దాణా మిక్సింగ్ యూనిట్ మేనేజర్‌గా పని చేస్తున్న ఆయనను పూర్తి అదనపు బాధ్యతలతో నియమించారు. ఇంతవరకు మేనేజర్‌గా ఉన్న పరిమళజ్యోతిపై సస్పెన్షన్ వేటు పడింది. 2016 ఖరీఫ్‌లో పండించిన కందులను మద్దతు ధరతో కొనుగోలు చేయడంలో అక్రమాలు భారీగా చోటు చేసుకున్నాయి. ఇందువల్ల 2017లో మద్దతు ధరతో మొక్కజొన్న కొనుగోళ్లలో ఈమె ప్రమేయం లేకుండా మార్క్‌ఫెడ్ ఎండీ చర్యలు తీసుకున్నారు. కాగా జిల్లా మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన నాగరాజు మాట్లాడుతూ... సంక్రాంతి పర్వదినం తర్వాత జిల్లాలో కందులను మద్దతు ధరతో కొనుగోలు చేసేందుకు ప్రత్యేక సెంటర్లు ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.



తిరుపతి వేంకటకవుల చిత్రపటం ఎదుట జ్యోతి ప్రజ్వలన చేస్తున్న పత్తి ఓబులయ్య, టీజీ భరత్

- తిరుపతి వేంకట కవుల పద్యాల ఆలాపన
- లలిత కళాసమితి ఆధ్వర్యంలో నిర్వహణ
- పద్యాలు పాడి వన్స్‌మోర్ అనిపించిన రంగస్థల నటులు

వందేళ్ల వేడుక



శ్రీకృష్ణ రాయభారం నాటకంలోని ఓ సన్నివేశం





మాట్లాడుతున్న కళాకారులు రాజు, చంద్రన్న

బావా ఎప్పుడొచ్చితీవు..

కర్నూలు(ఆర్‌యూ): 'బావా ఎప్పుడువచ్చి తీవు.. ఎల్లరునున్ సుఖులే భ్రాత్రల్ సుతుల్–చుట్టముల్ నీ వాల్లభ్యము పట్టు కర్ణుడును మన్నీలున్ సుఖోపేతులే'.. అనే పద్యం అందరికీ సుపరిచితమే. ఈ పద్యం పల్లెలో ఇప్పటికీ వినిపిస్తుంటోంది. మరి అంతటి గొప్ప పద్యం రచించిన వారు తిరుపతి వేంకటకవులు అనే విషయం చాలా మందికి తెలియదు. ఈ జంటకవులు జెండాపై కపిరాజు, చెల్లియో చెల్లకో పద్యాలు కూడా రాశారు. అవి రచించి నూరేళ్లు పూర్తయిన సందర్భంగా టీజీవీ లలిత కళాసమితిలో శనివారం ఉదయం నుంచి దాదాపు 8 గంటల పాటు రాయబారంలోని పద్య ఆలాపన పోటీలు నిర్వహించారు. సుమారు 40 మంది రంగస్థల నటులు రాయబారంలోని అర్జునుడు, శ్రీకృష్ణుడు, దుర్యోధనుడు, కర్ణుడు, భీముడు పాడిన పద్యాలను పాడి వన్స్‌మోర్‌లు, చప్పట్లతో మారుమోగించారు.



హాజరైన కళాభిమానులు

కళాకారులకు ఘన సన్మానం

పద్య ఆలాపన అనంతరం సాయంత్రం కళాకారులందరికీ శాలువలు, పుష్పమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీజీ భరత్, లలిత కళా సమితి అధ్యక్షుడు పత్తిఓబులయ్య మాట్లాడుతూ తిరుపతి వెంకట కవుల శతవాధానం, శ్రీకృష్ణ విజయం, రాయబారం తెలుగు సాహిత్యంలో అద్భుతాలన్నారు. తిరుపతి వెంకట కవులను స్మరిస్తూ పద్య పోటీలు నిర్వహించడం తెలుగునాట మొదటిసారన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

పద్య ఆలాపన పోటీలలో మొదటి స్థానం జి.సి.రాజు, (శ్రీకృష్ణపాత్రధారి పెసరవాయి), ద్వితీయ బహుమతి ఎం.వెంకటస్వామి (అర్జున పాత్రధారి నంద్యాల), తృతీయ బహుమతి కేశవులు (కర్ణపాత్రధారి కర్నూలు) పొందారు. ప్రోత్సాహక బహుమతులను రాజశేఖరరావు, షేక్షావలి, దూపం వేణునాథ్, పరమేశ్వరరెడ్డి, లక్ష్మణరాజులకు అందించారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా పల్లేటికుల శేఖర్, హెచ్.చంద్రన్న వ్యవహరించారు. కార్యదర్శి మియ్య, శ్రీనివాసరెడ్డి, రాజరత్నం, క్రిష్టఫర్, లక్ష్మీకాంతరావు, వాల్మీకి రాముడు, బాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



షార్ట్‌ఫిలిం నిర్మాతకు సన్మానం



సాధు నాగార్జునరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

కర్నూలు సిటీ: సామాజిక అంశాలపై షార్ట్ ఫిల్మ్ం తీస్తున్న యువ నిర్మాత, దర్శకుడు సాధు నాగార్జునరెడ్డిని శనివారం స్థానిక కేవీఆర్ ఇంగ్లిషు మీడియం స్కూల్‌లో ఘనంగా సన్మానించారు. ఇటీవల కర్నూలు నగరంలోని ట్రాఫిక్‌పై షార్ట్ ఫిల్మ్ తీసి పోలీసు శాఖ ఉన్నతాధికారుల ప్రశంసలు పొందారు. రవీంద్ర విద్యా సంస్థల అధినేత జి.పుల్లయ్య, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.శ్రీనివాసరెడ్డి, ఆదిత్య స్కూల్ కరస్పాండెంట్ వాసుదేవయ్య, కేవీఆర్ స్కూల్ ఏఓ విక్టోరియా ప్రసాద్ పాల్గొన్నారు.

రైతు బజారులో కూరగాయల ధరలు

టమాట రూ.05, వంకాయ రూ.12–18, బెండకాయలు రూ.24, పచ్చిమిర్చి రూ.20, కాకరకాయలు రూ.28, బీరకాయలు రూ.20, క్యాలీఫ్లవర్ రూ.22, క్యారెట్ రూ.34, క్యాబేజీ రూ.16, బీన్స్ రూ.40, దొండకాయలు రూ.20, ఆలుగడ్డలు రూ.20, ఉల్లిగడ్డలు రూ.30–36, చౌళకాయలు రూ.22

శ్రీవారికి పూలంగి సేవ



వివిధ రకాల పుష్పాలతో పూజలు చేస్తున్న దృశ్యం

కర్నూలు(న్యూసిటీ): ధనుర్మాసాన్ని పురస్కరించుకొని మాలే బాలయ్య సత్రంలోని ప్రసన్న వెంకటేశ్వరస్వామికి శనివారం పూలంగి సేవ నిర్వహించారు. చిన్న అమ్మవారిశాలలో గోదాదేవి జన్మ నక్షత్రం పుబ్బ సందర్భంగా మహిళలు.. అమ్మవారికి సారె సమర్పించారు. గోదా రంగనాథుల విగ్రహాలకు కాంచీపురం నుంచి వచ్చిన అలంకారు భట్టారు స్వామి అలంకరణ చేశారు. గోదాదేవిపై ప్రవచనాలను వినిపించారు. కె.వేణుగోపాల్ శర్మ, గోదా విష్ణు సహస్రనామ మండలి అధ్యక్షుడు మారం నాగరాజుగుప్త, సభ్యులు మారం లలిత, వి.ధర్మరాజు, ఇ.సరోజ, రమాలక్ష్మిదేవి, పి.చంద్రకళ, పి.శోభరాణి, కె.అనురాధ, వై.తులసి పాల్గొన్నారు.



హాజరైన భక్తులు

అలరించిన మృదంగ విన్యాసం

శ్రీశైలం: కళారాధనలో భాగంగా హరిహరాయగోపుర మాడవీధిలో శనివారం సాయంత్రం 6.30 గంటలకు ఏర్పాటు చేసిన భక్తి రంజని కార్యక్రమంలో భాగంగా ఎర్రగుడి, కర్నూలు, నీలకంఠం బృందం వారి మృదంగ విన్యాసం భక్తులను ఆకట్టుకుంది. దేవస్థానం వారు వారంలో రద్దీగా ఉండే శని, ఆది, సోమవారాల్లో హరికథ, బుర్రకథ సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.



ప్రదర్శన ఇస్తున్న దృశ్యం

ఈ రోజు

నగరంలో 5కే రన్

కర్నూలు(అగ్రికల్చర్): జిల్లాలో జరుగుతున్న జన్మభూమి కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆదివారం 5కే రన్ నిర్వహించనున్నారు. 7వ తేదీ ఉదయం 8 గంటలకు 2000 మందితో సీ.క్యాంపు సెంటరు నుంచి అవుట్‌డోర్ స్టేడియం వరకు 5కే రన్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఉదయం 7.30 గంటలకు సీ.క్యాంపు నుంచి 5కే రన్ ప్రారంభమవుతుంది. ఈనేపథ్యంలో స్టేడియం వరకు ట్రాపిక్ నియంత్రణకు చర్యలు తీసుకున్నారు. రన్ నిర్వహించే దారి పొడవను మంచినీటి సదుపాయం కల్పించాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జేసీ, జిల్లా అధికారులు పాల్గొననున్నారు.

ఉయ్యాలవాడ నరసింహారెడ్డి నగర్‌లో ముగ్గుల పోటీలు

కర్నూలు(కొండారెడ్డి ఫోర్టు) : ఏ క్యాంపు రెసిడెన్షియల్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉయ్యాలవాడ నరసింహారెడ్డి(హార్ట్ అండ్ బ్రెయిన్ ఆసుపత్రి)లో మధ్యాహ్నం 2.30 గంటలకు ముగ్గుల పోటీలను నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు డి.నాగేశ్వరరెడ్డి, జె.వెంకటరామిరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. విజేతలకు మొదటి బహుమతిగా గ్రైండర్, రెండో బహుమతిగా మిక్సీ, మూడో బహుమతిగా డిన్నర్‌సెట్లను అందజేస్తామన్నారు. అలాగే పోటీలో పాల్గొనే ప్రతీ మహిళకు కన్సలేషన్ బహుమతి ఉంటుందన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కర్నూలు(న్యూసిటీ): నగరంలోని సెయింట్ మేరీస్ బాలుర ఉన్నత పాఠశాల(చిన్నపార్క్ ఎదుట)లో ఆదివారం ఉదయం 10 గంటలకు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహిస్తామని నిర్వహణ కమిటీ ప్రతినిధులు ప్రకటనలో తెలిపారు. ఆ పాఠశాలలో 1993–94వ సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులందరూ హాజరు కావాలని కోరారు.

సాక్షి
కర్నూలు | ఆదివారం |
జనవరి | 7 | 2018

Portal Updates:
www.sakshieducation.com
➔ TS TRT 2017 SGT Exam: 6 Online Practice Tests
➔ Download GATE 2018 Exam Admit Card now
➔ Current Affairs 2017 PDFs Available on e-store

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..vidya@sakshi.com

What is balanced chemical equation?



A.V. Sudhakar
Subject Expert,
DNR ZP Boys High School,
Podalakur, Nellore

10th Class Special
Physical Science (EM)

CHEMICAL REACTIONS AND EQUATIONS

Study Plan: Chemical Reactions and Equations is one of the most important chapter in tenth class. There is a chance of asking one '4' marks question, one '2' marks question and some bits from this chapter in the public exam. Student need to develop complete understanding important topics in this chapter.

Important topics in this chapter:

Types of equation - Balanced chemical equation. Types of chemical reactions - Examples, Oxidation - Reduction - Redox reactions, corrosion, Rancidity prevention of corrosion and Rancidity, Electrolysis.

Key Points

1. **Reactants:** The substances which undergo chemical change in the reaction are called reactants.
2. **Products:** The new substances formed in a chemical reaction are called products.
3. **Chemical Equation:** Describing a chemical reaction using least possible words or symbols is called a chemical equation.
4. **Balanced reaction:** A chemical equation in which the number of atoms of different elements on the reactants side are same as these on product side is called balanced reaction.
5. **Exothermic reaction:** Reaction in which heat energy is liberated by the reactants is called exothermic reactions.
6. **Endothermic reaction:** Reaction in which heat energy is absorbed by the reactions is endothermic reaction.
7. **Chemical Combination:** Those reactions in which two or more substances combine to form a single substances are called combination reaction.
8. **Chemical Decomposition:** Those reactions in which a compound splits up into two or more simple substances are known as decomposition reactions.
9. **Chemical displacement:** Those reactions in which one element takes the place of another element in a compound are known as displacement reaction.
10. **Chemical double displacement:** Those reactions in which two compounds react by an exchange of ions to form two new compounds are called double displacement reaction.
11. **Oxidation:** The reaction in which the addition of Oxygen to a substance(or) removal of hydrogen is called oxidation.
12. **Reduction:** The reaction in which addition of hydrogen (or) removal of oxygen is called reduction.
13. **Corrosion:** If metals are exposed to moisture acids etc they tarnish due to the formation of respective metal oxide on their surface. This process is called corrosion.
14. **Rancidity:** Oxidizing food materials and losing their smell and taste is called rancidity.
15. **Antioxidants:** The substances which prevent oxidation of food is called Antioxidants

IMPORTANT QUESTIONS

1. What is balanced chemical equation? Why should chemical equations be balanced.

A. A Chemical Equation is said to be balanced, when the number of atoms of each element is same on both reactants side and product side. Chemical equations should be balanced to satisfy law of conservation of mass which says that mass is conserved during a chemical reactions.

2. Write the balanced chemical equation for the following and identify type of reaction in each case.

a) $\text{Calcium hydroxide}_{(aq)} + \text{Nitric acid}_{(aq)} \rightarrow \text{Water}_{(\ell)} + \text{Calcium nitrate}_{(aq)}$

A. $Ca(OH)_{2(aq)} + 2HNO_{3(aq)} \rightarrow 2H_2O_{(\ell)} + Ca(NO_3)_{2(aq)}$

Double displacement reaction.

b) $\text{Magnesium}_{(s)} + \text{Iodine}_{(g)} \rightarrow \text{Magnesium Iodide}_{(s)}$

A. $Mg_{(s)} + I_{2(g)} \longrightarrow MgI_{2(s)}$

Chemical combination Reaction.

c) $\text{Magnesium}_{(s)} + \text{Hydrochloric acid}_{(aq)} \longrightarrow \text{Magnesium Chloride}_{(aq)} + \text{Hydrogen}_{(g)}$

A. $Mg_{(s)} + 2HCl_{(aq)} \rightarrow MgCl_{2(aq)} + H_{2(g)}\uparrow$

Chemical displacement Reaction

d) $\text{Zinc}_{(s)} + \text{Calcium Chloride}_{(aq)} \longrightarrow \text{Zinc chloride}_{(aq)} + \text{Calcium}_{(s)}$

$Zn_{(s)} + CaCl_{(ag)} \longrightarrow ZnCl_{2(aq)} + Ca_{(s)}$

Chemical displacement Reaction

3. What do you mean by corrosion? How can you pervert it ?

A. **Corrosion:** When some metals are exposed to moisture, acids etc. They tarnish due to the formation of respective metal oxide on their surface this process is called corrosion.

Ex: i) The black coating on silver.
ii) Green coating on copper.

Corrosion can be prevented or atleast minimized by shielding the metal surface from oxygen and moisture.

It can be prevented by painting, oiling, greasing galvanizing, chrome plating (or) making alloys.

4. Explain Rancidity.

A. When food materials containing fats or oils are exposed to air for long time, it gives bad odour. This phenomenon is called rancidity. Rancidity is an oxidation reaction. Hence Rancidity can be prevented by adding antioxidants like vitamin 'C' and Vitamin E. Keeping food in air tight containers helps to slow down oxidation process.

5. Name the reactions taking place in the presence of Sunlight.

A. Decomposition reaction occurs in presence of sunlight and such reactions are called photochemical reactions.

Ex:
1. $2AgBr \xrightarrow{\text{Sunlight}} 2Ag_{(s)} + Br_{2(g)}$
2. $H_{2(g)} + Cl_{2(g)} \xrightarrow{\text{Sunlight}} 2HCl$
3. $6CO_2 + 6H_2O \xrightarrow{\text{Sunlight}} C_6H_{12}O_6 + 6O_2$

6. Give two examples for oxidation - reduction reaction. The reaction in which both oxidation and reduction takes place is called oxidation - reduction (or) redox reactions. If one reactant gets oxidized the other gets reduced.

A. 1. $MnO_2 + 4HCl \rightarrow MnCl_2 + 2H_2O + Cl_2$ Here manganese is reduced. Hydrogen is Oxidize.

2. $Fe_2O_3 + Al \longrightarrow Al_2O_3 + 2Fe$ Here Ferrous is reduced Aluminum is Oxidize.

7. What is Galvanizing?

A. Galvanizing is a method of protecting iron from rusting by coating them a thin layer of zinc.

8. What is an alloy ? Give one example.

A. A metallic substance made by mixing and fusing two or more metals or a metal and a non metal to obtain desirable qualities as hardness lightness and strength is known as alloy.

Ex: Brass, Bronze and Steal.

9. What do you mean by precipitation reaction.

A. The reaction in which an insoluble solid called precipitate is formed that separate from the solution is called a precipitate reaction

Ex. Sodium sulphate reacts with barium chloride to give white precipitate barium sulphte and sodiumchloride.


$$Na_2SO_4 + BaCl_2 \rightarrow BaSO_4\downarrow + 2NaCl$$
(Precipitate)

10. What are antioxidants?

A. The substances which prevent oxidation are called antioxidants.

11. Draw the diagram of Electrolysis of water and table the parts.

A.



Electrolysis of water

Bits

1. The decomposition of vegetables into compost in an example of ______ reaction *(Oxidation (or) Fermentation)*
2. The chemical reactions in which energy is absorbed to form a new compound is called _____ *(Endothermic reaction)*
3. The reaction $2N_2O \rightarrow 2N_2 + O_2$ is an example for______reaction. *(Decomposition)*
4. The reaction $Ca + 2H_2O \rightarrow Ca(OH)_2 + H_2$ is an example for ___reaction. *(displacement)*
5. Chemical formula for rust is ________ ($FeO_3.XH_2O$)
6. Flush bags of chips with ____ gas to prevent the chips from getting oxidized. (Nitrogen)
7. Match the following.
   1. Double displacement reaction
   2. Displacement reaction
   3. Decomposition reaction
   4. Combination reaction
   5. Redox reaction

   a) $CaCO_3 \xrightarrow{\text{heat}} Cao + CO_2$
   b) $Fe + CuSO_4 \rightarrow FeSO_4 + Cu$
   c) $NaCl + AgNO_3 \rightarrow AgCl + NaNO_3$
   d) $2PbO + C \rightarrow 2Pb + CO_2$
   e) $H_2 + I_2 \rightarrow 2HI$

A: 1-c; 2-b; 3-a; 4-e; 5-d

The headquarters of ADB is located in..



K.V. Gnana Kumar
Director,
DBS, Hyderabad

Model Questions

1. The Board of Industrial and Financial Reconstruction (BIFR) came into existence in the year:
a) 1999 b) 1995
c) 1991 d) 1987
e) 1982

2. The headquarters of Asian Development Bank (ADB) is located in:
a) New Delhi, India
b) Beijing, China
c) Manila, Philippines
d) Tokyo, Japan
e) None of the above

3. National Securities Depository Limited is an Indian central securities depository based in:
a) New Delhi
b) Chennai c) Hyderabad
d) Mumbai
e) Bengaluru

4. The Managing Director (MD) of HDFC Bank is:
a) Rajnish Kumar
b) Uday Kotak
c) Shikha Sharma
d) Chanda Kochha
e) Aditya Puri

5. Where RBI cancels the banking license of a banking company, the appeal can be made to:
a) Central Govt.
b) Company law Board
c) High Court
d) Supreme Court
e) No appeal can be made

6. India Infrastructure Finance Company Ltd (IIFCL) is wholly-owned by _____ was set up in the year 2006.
a) NABARD
b) SEBI c) RBI
d) Finance Ministry
e) Government of India

7. The service which is concerned with the financing and collection of account receivables in domestic trade is called:
a) Securitization
b) Factoring c) Forfaiting
d) Bancassurance
e) None of the above

8. A JHF carrying on an ancestral business is included in a Partnership Firm as a partner. In this case the JHF becomes:
a) Limited Liability Partnership
b) Private Ltd Co.
c) Proprietorship firm
d) JHF cannot join as a partner in a firm
e) Public Limited Company

9. National savings certificate matures at the end of:
a) 3 years b) 4 years
c) 5 years d) 6 years
e) 7 years

10. What is the expanded form of the term ALM used in banking sector?
a) Asset Liability Maintenance
b) Asset Liability Management
c) Asset Liability Manipulation
d) Asset Liability Maximization
e) Asset Liability Matching

11. Father of a Minor is sentenced to jail for a criminal offence. Who will be his guardian?
a) Mother b) Legal guardian
c) Father d) Eldest brother
e) None of the above

12. Which of the following is the India's first Credit Rating Agency promoted by the erstwhile ICICI Ltd, along with UTI and other financial institutions?
a) CIBIL b) CRISIL
c) ICRA d) ONICRA
e) None of the above

13. Bank's Lien is:
a) General lien b) Particular lien
c) Contingent lien
d) Special lien e) c & d

14. In pursuance of which one of the following was the General Insurance Corporation of India was formed?
a) General Insurance Business (Nationalizations) Act, 1972
b) Insurance Act, 1938
c) Insurance Amendment Act, 2002
d) IRDA Act, 1999
e) None of the above

15. I 'wish' is a type of flexible Recurring Deposit Scheme that helps you to get benefits viz., same interest rates as of Fixed Deposit and no penalty for not depositing in any month, multiple deposit in every month, etc. Which bank has launched this deposit?
a) ICICI Bank
b) Vijaya bank
c) Central bank
d) Canara bank
e) Dena Bank

16. What does the letter 'S' denotes in the term IFSC?
a) Subscriber b) State
c) System d) Source
e) Systematic

17. Within how many days the CPIO has to provide information under RTI Act?
a) 15 days b) 20 days
c) 30 days d) 45 days
e) 60 days

18. Security Paper Mill (SPM) was formally inaugurated and dedicated to the nation on the 9th March, ____ by the then Deputy

BANK
POs, Clerks
Banking Special Awareness

Prime Minister, Morarji Desai.
a) 1956 b) 1968
c) 1949 d) 1962
e) 1971

19. What is the full form of 'MAT'?
a) Maximum Alternate Tax
b) Minimum Alternate Tax
c) Maximum Alternate Time
d) Minimum Alternate Time
e) Minimum Applicable Tax

20. Which of the following is not a Negotiable instrument as per N.I. Act?
a) Promissory Note
b) Draft c) TDR
d) Cheque e) All the above

21. Who among the following regulates the Indian Corporate Debt Market?
a) RBI b) NABARD
c) SIDBI d) SEBI
e) PFRDA

22. "Basel Committee on Banking Supervision"s is also known as:
a) Bank for International Settlements Committee
b) Banking Regulation Committee
c) Financial Stability Board
d) Global Financial System
e) None of the above

23. Which of the following is not a negotiable instrument as per N.I.Act?
a) Promissory Note
b) Draft c) TDR
d) Cheque e) All the above

24. Which one of the following set up core banking infrastructure for rural banks?
a) IBA b) NABARD
c) RBI d) SIDBI
e) RIDF

25. What is 'fiat money'?
a) The currency backed by Government Guarantee
b) The currency backed by tangible assets
c) The currency backed by gold reserves
d) The currency backed by budgetary support
e) None of the above

26. Where is the head office of SMERA?
a) Chennai b) Gurugram
c) New Delhi d) Mumbai
e) Bengaluru

27. The Frequent changes made by Banks to their product profile is called?
a) Product Control
b) Product Enhancement
c) Product Enrichment
d) Product Marketing
e) None of the above

28. Which of the following is not correct in respect of issue of Commercial Paper?
a) It can now be issued as a standalone facility
b) It can be issued for Rs. 5 lakhs and multiples of Rs. 5 lakhs
c) CPs can be underwritten by a bank
d) It can be issued for a minimum period of 7 days
e) Loan can be sanctioned against Commercial Paper

29. _____ account is opened by the investor while registering with an investment broker.
a) Fixed Deposit Account
b) Savings Bank Account
c) Recurring Account
d) Demat Account
e) None of the given options is true

30. ____ is a financial market in which share prices are rising or expected to rise.
a) Bear Market
b) Bull Market c) Pig Market
d) High Market
e) None of the above

31. Currency swap is an instrument to manage:
a) Interest Rate Risk
b) Currency Risk
c) Cash flows in different currencies
d) All of the Above
e) None of the given options is true

32. MMID (Mobile Money Identifier) consists of how many digits?
a) 5 digits b) 10 digits
c) 11 digits d) 7 digits
e) 9 digits

33. Reporting of dubious transactions has to be made to which agency?
a) FIU b) DRI c) SEBI
d) NIA e) RBI

34. Sukanya Samriddhi Account can be opened up to age of _______ years only from the date of birth.
a) 5 years b) 10 years
c) 15 years d) 20 years
e) 25 years

35. The 'Smart Vault' is an example of 'Make In India' programme as it has been designed and manufactured by Indians. In this connection a scheme in the name of Smart vault is launched by which Bank?
a) Canara bank
b) Punjab National Bank
c) ICICI Bank-Robotic locker facility
d) Dena Bank e) HSBC

36. The maximum period for which a CD(Certificate of Deposit) can be issued is:
a) 1 month b) 3 months
c) 6 months d) 9 months
e) 1 year

37. ______ Portal is a first of its kind website providing single window for students to access information and also makes application for Educational Loans provided by Banks. It also provides a link to National Scholarship Portal where in students can apply for various Government Scholarships.
a) Vidya Lakshmi
b) Vidya Saraswathi
c) Graduate Loan
d) Trun Vidya e) Prouda Vidya

38. NSDL is the first and largest depository in India, established in:
a) August 2003 b) August 1991
c) August 1989 d) August 1999
e) August 1996

39. The purpose of IRAC (Income Recognition and Asset Classification) norms is to:
a) Bind the financer to obey the guidelines of the regulator
b) Keep the financer with adequate capital
c) Make necessary provisions as applicable
d) Only a & b
e) None of the above

KEY

1) d	2) c	3) d	4) e	5) a
6) e	7) b	8) d	9) d	10) b
11) c	12) b	13) a	14) a	15) a
16) c	17) c	18) b	19) b	20) c
21) d	22) a	23) c	24) b	25) a
26) d	27) b	28) c	29) d	30) b
31) c	32) d	33) a	34) b	35) c
36) e	37) a	38) e	39) c	

నాన్నా, చెప్పవా


రోబోకి ఆ పేరు ఎలా వచ్చింది?




రోబో పేరు దేశమంతా మారుమోగిపోతోంది. ఎందుకో మనందరికీ ఇప్పటికే తెలిసే ఉంటుంది. సినిమా సంగతి పక్కనబెడితే, రోబో అంటే ఎలక్ట్రానిక్ ప్రోగ్రామింగ్ ద్వారా పనిచేసే మర మనిషి. 1948లో మొట్టమొదటి ఎలక్ట్రానిక్ రోబోట్‌ని ఇంగ్లండ్‌లోని బ్రిస్టల్‌లో విలియం గ్రే వాల్టర్ రూపొందించారు. 1954లో జార్జ్ డెవోల్ మొదటి డిజిటల్, ప్రోగ్రామబుల్ రోబోని తయారు చేసి జనరల్ మోటార్స్ అనే కంపెనీకి 1960లో విక్రయించారు. ఆ కంపెనీ వారు వేడివేడి లోహాల ముక్కలను పైకి లేపటానికి వీటిని ఉపయోగించేవారు. ఆ తరవాత రోబోని అణు కార్యక్రమాల్లో శాస్త్రవిజ్ఞాన పరిశోధనల్లో ఉపయోగించేవారు.

రోబో అనే పేరు చెకొస్లవేకియా వారి భాషలోని రోబోటా అనే పదం నుంచి వచ్చింది. చెక్ భాషలో తప్పనిసరి కార్మికుడు అని అర్థం. ఈ రోబోలను అణుధార్మిక సంబంధిత పనుల లోని సున్నితమైన దశల్లో ఉపయోగించేవారు. మనిషికి ప్రమాదం కలిగించే పదార్థాలతో పనిచేయటానికి ఈ రోబో ఉపయోగపడుతుందని భావించేవారు. అయితే ప్రస్తుతం అభివృద్ధి చెందిన దేశాల్లో సాధారణ పనులకు కూడా రోబోలపై ఆధారపడుతున్నారు. జపాన్‌లో రోబోలతో ఇంటికి సంబంధించిన అనేక రకాల పనులు కూడా చేయిస్తున్నారు.

రంగులు వేయండి



పైన ఉన్న రెండు బొమ్మల మధ్య 5 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.




కింద పజిల్ పక్కన ఇచ్చిన పదాలు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

Science Fiction/Fantasy

U	Y	G	O	L	O	N	H	C	E	T	H	S	H
Y	O	U	T	E	R	S	P	A	C	E	E	O	R
S	M	A	G	I	C	C	R	E	H	H	R	S	E
U	F	F	V	I	L	L	A	I	N	L	O	L	T
P	U	A	L	P	R	I	N	C	E	S	S	S	T
E	T	N	C	E	R	U	T	N	E	V	D	A	O
R	U	T	L	S	N	A	A	L	I	E	N	A	P
N	R	A	I	E	L	O	C	A	S	T	L	E	Y
A	I	S	F	O	R	E	S	T	H	A	N	T	R
T	S	Y	H	F	C	E	W	P	A	V	U	Y	R
U	T	I	V	I	P	T	I	I	T	R	U	C	A
R	I	W	F	O	A	T	A	E	S	D	A	O	H
A	C	V	A	E	L	Z	Z	I	R	F	S	M	O
L	F	V	R	A	R	O	A	L	D	D	A	H	L


MAGIC
C.S. LEWIS
PRINCESS
HARRY POTTER
ADVENTURE
FANTASY
SUPERNATURAL
FUTURISTIC
HERO
ROALD DAHL
FOREST
MS FRIZZLE
CASTLE
OUTER SPACE
ALIEN
VILLAIN
TECHNOLOGY

పూరించండి



పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున ఖాళీ గళ్లలో బొమ్మ గీయండి





సింహం గళ్లపై నుండి నడుచుకుంటూ పైకి వెళ్లి బాల్ తీసుకోవాలి. X మార్క్‌ను దాటుకుంటూ వెళ్లకూడదు.

Snowfall

శ్రీశైలంలో కేంద్ర, రాష్ట్ర మంత్రులు


ఆలయంలో కేంద్రమంత్రి మహేష్ శర్మ

శ్రీశైలం: కేంద్ర, రాష్ట్ర మంత్రులు శనివారం శ్రీశైలం వచ్చి శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామివార్లను దర్శించుకున్నారు. కేంద్ర సాంస్కృతిక, పర్యావరణ శాఖ మంత్రి మహేష్‌శర్మ కుటుంబ సమేతంగా హెలికాప్టర్ ద్వారా సున్నిపెంట హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. అక్కడ దేవస్థానం ఈఓ భరత్‌గుప్త, టూరిజం డివిజనల్ మేనేజర్ శ్యామ్‌ప్రసాద్, ఆ శాఖ ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. అక్కడి నుంచి నేరుగా రోడ్డు మార్గాన కేంద్ర మంత్రి శ్రీశైలం చేరుకున్నారు. ప్రధానాలయ రాజగోపురం వద్ద ఈఓ, అర్చకులు ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు. అనంతరం ఆయన స్వామి అమ్మవారికి పూజలు నిర్వహించారు. అంతకు ముందే శ్రీశైలం చేరుకున్న రాష్ట్ర పర్యాటక మంత్రి అఖిలప్రియ స్వామిఅమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పర్యాటక అభివృద్ధికి ఏపీ అనుకూలం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పర్యాటక రంగ అభివృద్ధికి అత్యంత అనుకూలమని కేంద్ర మంత్రి మహేష్ శర్మ అన్నారు. శ్రీశైల క్షేత్రాన్ని దర్శించుకోవడం ఇదే మొదటిసారి అని చెప్పిన ఆయన క్షేత్ర అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

దేశ ప్రగతికి పరిశోధనలే కీలకం

- సీసీఎంబీ పూర్వ డైరెక్టర్ డా.సీహెచ్ మోహన్ రావు
- మాంటిస్సోరిలో రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్సు సంబరాలు

కర్నూలు సిటీ: విజ్ఞాన శాస్త్ర పరిశోధనలు దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నాయని కణ, అణు జీవశాస్త్ర కేంద్రం(సీసీఎంబీ–ది సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ) పూర్వ డైరెక్టర్, శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డు గ్రహీత డా.సీహెచ్ మోహన్‌రావు అన్నారు. ఇటీవలి కాలంలో పరిశోధనలు పెరిగాయని, ఈ పరిస్థితి ప్రగతికి సంకేతమని తెలిపారు. ఎ.క్యాంపు మాంటిస్సోరి పాఠశాలలో శనివారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి చెకుముకి సైన్సు సంబరాలను ఆయన ప్రారంభించారు. ప్రశ్నించడం, పరిశీలించడం, ప్రయోగించడం ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. నేడు సైన్స్ ఎంతో అభివృద్ధి చెందిందని, విజ్ఞాన పరిశోధనల్లో యువ శాస్త్రవేత్తలు పోటీ పడుతుండడం దేశ ప్రగతికి సానుకూల అంశంగా అభిప్రాయపడ్డారు. జన విజ్ఞాన వేదిక సైన్సు మాసపత్రిక సంపాదకులు ఎన్.ఐ.టి. ప్రొఫెసర్ ఎ.రామచంద్రయ్య, మాజీ ఎమ్మెల్సీ డా.గేయానంద్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డా.సీహెచ్ రవికుమార్ ప్రసంగించారు. చెకుముకి సంబరాల ద్వారా ఎంతో మంది సైంటిస్టులు జన విజ్ఞాన వేదికలో సభ్యులయ్యారన్నారు. సైన్సు అండ్ టెక్నాలజీ రంగంలో జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషికి 2005లో రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ స్థాయి అవార్డు ఇచ్చారని గుర్తు చేశారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, రాష్ట్ర కోశాధికారి మురళీధర్, ఉపాధ్యక్షులు కేవీవీ సత్యనారాయణ, రాజశేఖర్, రాహుల్, రాష్ట్ర కార్యదర్శి రామారావు, మాంటిస్సోరి విద్యా సంస్థల అధినేత రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


చెకుముకి పోటీల్లో ప్రదర్శనలను తిలకిస్తున్న విద్యార్థులు


జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న డా.సీహెచ్ మోహన్‌రావు, తదితరులు

ఫసల్ బీమా పరిహారం విడుదల

- 2,908 మంది రైతులకు లబ్ధి
- రూ.6,94,35,208 విడుదల

కర్నూలు(అగ్రికల్చర్): 2016–17 రబీ సీజన్‌కు సంబంధించి ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద జిల్లాకు రూ.6,94,35,208 పరిహారం విడుదలైంది. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ బీమా కంపెనీ అమలు చేసింది. 2016 ఖరీఫ్‌తో పోలిస్తే రబీలో బీమా పరిహారం విడుదల మెరుగ్గా ఉంది. ఈ ఏడాది బ్యాంకుల నుంచి పంట రుణాలు తీసుకోని రైతులకు పరిహారం ఆశాజనకంగా లభించడం విశేషం. రైతులు చెల్లించిన ప్రీమియంతో పోలిస్తే మాత్రం పరిహారం అధికంగా ఏమీ లేదన్న అభిప్రాయం ఉంది. 1017 మంది నాన్‌లోనింగ్ ఫార్మర్స్‌కు రూ.3,12,04,872, బ్యాంకుల నుంచి పంట రుణాలు తీసుకున్న 1891 మందికి రూ.3,82,30,336 ప్రకారం విడుదలైంది. మొత్తంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా కింద 2,908 మంది రైతులకు రూ. 6,94,35,208 విడుదలైనట్లు వ్యవసాయాధికారులు తెలిపారు. ఇందులో అత్యధికంగా శనగ రైతులున్నారన్నారు. ఇందుకు సంబంధించి దాదాపు 45 వేల మంది రైతులు రూ.16 కోట్ల ప్రీమియం చెల్లించారు. బీమా పరిహారం రైతుల బ్యాంకు ఖాతాలకు జమ అవుతుందని తెలిపారు.

వైభవంగా ధనుర్మాస పూజలు




అహోబిలం(ఆళ్లగడ్డ): అహోబిల లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ధనుర్మాస పూజలను వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం శ్రీప్రహ్లాదవరద స్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లతో పాటు ఆండాల్ అమ్మవారికి వేకువజామునే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవమూర్తి గోదాదేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఆండాల్ సన్నిధిలో కొలువుంచి అర్చన, అభిషేకం నిర్వహించారు. సాయంత్రం ఉత్సవమూర్తులైన శ్రీదేవి, భూదేవి సహిత శ్రీప్రహ్లాదవరదస్వాములను పట్టువస్త్రాలతో అలంకరించి మాడ వీధుల్లో వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. రాత్రి దేశికన్ శాత్తుమర్రై పూజలతో కార్యక్రమాన్ని ముగించారు. ప్రధానార్చకులు వేణుగోపాలన్, మణియార్ సౌమ్యానారాయణన్ ఆధ్వర్యంలో పూజలు జరిగాయి.

స్వామి, అమ్మవార్లకు గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం (ఇన్‌సెట్) ప్రత్యేకాలంకరణలో శ్రీప్రహ్లాదవరదస్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవారు

హోరాహోరీ


వాలీబాల్‌లో తలపడుతున్న బి.తాండ్రపాడు–ఎమ్మిగనూరు జట్లు


ఫుట్‌బాల్ పోటీల్లో తలపడుతున్న నైజీరియన్- గుత్తి జట్లు

శ్రీ నీలకంఠేశ్వరస్వామి జాతర సందర్భంగా రెండో రోజు శనివారం ఎమ్మిగనూరు పట్టణంలో ఫుట్‌బాల్, వాలీబాల్, కబడ్డీ తదితర పోటీలు హోరాహోరీగా సాగాయి. అంతర్‌రాష్ట్ర ఫుట్‌బాల్ పోటీలకు ఇతర రాష్ట్రాల నుంచి కూడా క్రీడాకారులు హాజరయ్యారు.

– ఎమ్మిగనూరు రూరల్

Praja Sankalpa Yaatra

సంకల్పసిద్ధిరస్తు


కల్లూరు శివారులో జగన్‌ను ఆశీర్వదిస్తున్న వేదపండితులు

ఇబ్బందుల పాలు కావొద్దు


పాడిరైతు కష్టం తెలుసుకుంటూ..

మామయ్య దీవెన


శ్రీనివాసపురంలో చిన్నారిని ఆప్యాయంగా ఎత్తుకుని ముద్దాడుతున్న జగన్‌మోహన్‌రెడ్డి

కదిలిన జగన్ దండు


సంకల్పయాత్రలో మేము సైతం అంటూ..

నీ సంకల్పానికి రైట్..రైట్


కల్లూరు శివారులో జగన్‌తో ఆర్టీసీ డ్రైవర్ కరచాలనం

ప్రజా సంకల్ప యాత్ర

• నీ రాక కోసం


ఎదురు చూపు : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాక కోసం

• కేరింత


యువజోరు : కల్లూరులో జగనన్నకు హాయ్

• అదిగో రాజన్న బిడ్డ


ఆనందకేళి : మిద్దెపై నుంచి జననేతను చూస్తూ..

• మళ్లీ రా అన్నా..


తీరిన ముచ్చట : తమ అభిమాన నేతకు అభివాదం చేస్తూ..

• ఆత్మీయ అభివాదం


టాటా : జననేతకు వీడ్కోలు పలుకుతూ..



చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని కల్లూరులో జరిగిన ముఖాముఖి కార్యక్రమానికి హాజరైన ముస్లింలు


ముస్లింలనుద్దేశించి ప్రసంగిస్తున్న జననేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

సంకల్పానికి సలాం

శక్తినంతా కూడగట్టుకుని.. లేని సత్తువ తెచ్చుకుని.. వృద్ధాప్యాన్ని పక్కనబెట్టి.. అవ్వాతాతలు కదిలి వస్తున్నారు.. మనవడ్ని చూడాలని.. దీవెనలందించాలని.. జీవిత చరమాంకంలో పింఛను ఆసరా ఇచ్చిన రాజన్న బిడ్డకు సంఘీభావం తెలపాలని..

బాబు వస్తేనే జాబు అన్న మాటలు నమ్మి మోసపోయిన నిరుద్యోగ యువతలో ఆగ్రహం పెల్లుబుకుతోంది. కొత్తవి దేవుడెరుగు ఉన్న ఉద్యోగాలనూ ఊడబెరుకుతున్న టీడీపీ సర్కారు తీరుపై నమ్మకం పూర్తిగా సడలిపోయింది. ఈ రాష్ట్ర సారథ్యానికి జననేత రావాలని వారంతా సంకల్పిస్తున్నారు.. అందుకే జగన్ సంకల్పయాత్రకు జై కొడుతున్నారు.

బిడ్డల్ని చదివించడానికి అష్టకష్టాలు పడుతున్న తల్లిదండ్రుల్లో 'నవరత్నాలు' కొత్త ఆశల వెలుగుల్ని నింపాయి. ఈ హామీనిచ్చిన జగనన్న స్వయంగా తమ పల్లెకు నడచి వస్తున్నాడని తెలిసి పనులన్నీ పూర్తిచేసుకుని అడుగులో అడుగేస్తున్నారు. ప్రజాసంకల్పం నెరవేరాలని జననేతను అనుసరిస్తున్నారు.

వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్రకు రోజురోజుకూ జనస్పందన విశేషంగా పెరుగుతోంది. పల్లెలన్నీ పాదయాత్రలో మేము సైతమంటూ పాలుపంచుకుంటూ విపక్ష నేతకు మద్దతు పలుకుతున్నాయి. జగన్ పాదయాత్ర శనివారం పుంగనూరు నియోజకవర్గంలో దిగ్విజయంగా కొనసాగింది.


ప్రగతి రథానికి బాసట : ఆడపడుచుల తోడుగా..


పెల్లుబికిన ఆగ్రహం : పరీక్షలు నిర్వహించలేదని జననేతతో కలిసి ప్లకార్డులు ప్రదర్శిస్తున్న డీఎడ్ విద్యార్థినులు


విరిసిన ఆనందం : తమ అభిమాన నేత కోసం పూలు చల్లి ఎదురు చూస్తున్న అక్కాచెల్లెమ్మలు


జన తోరణం..


మా దేవుడు నువ్వు..

• జీవిత చక్రం


కుమ్మరి చక్రాన్ని ఆసక్తిగా పరిశీలిస్తూ..

• చెరగని జ్ఞాపకం


సంతోష సెల్ఫీ : అన్నతో ఆప్యాయంగా సెల్ఫీ దిగుతున్న చెల్లెమ్మ



• ఏమైంది తల్లీ


చల్లావారిపల్లె వద్ద అంధురాలితో మాట్లాడుతున్న జగనన్న

• ఆత్రుత


శ్రీనివాసపురంలో ట్రాక్టర్ పైకెక్కి ఎదురు చూస్తున్న అభిమానులు

• నేనున్నానని


చల్లావారిపల్లె వద్ద అవ్వాతాతలను ఆప్యాయంగా పలకరిస్తూ..

• మీకు అండగా ఉంటా..


భరోసా : అన్నతో కష్టాలు పంచుకుంటున్న అక్కాచెల్లెమ్మలు

• అధైర్యమొద్దు


ఏద్వకమ్మా : కష్టాలు తెలియజేస్తూ..

కడదాక జగనన్న వెంటే..



ఇచ్ఛాపురం వరకు జగనన్నతోనే.. ప్రజా సంకల్పయాత్రలో మేము సైతం అంటూ పలువురు భాగస్వాములవుతున్నారు. ఇందులో వృద్ధులు, దివ్యాంగులు ఉండడం పలువుర్ని ఆలోచింపజేస్తోంది. అనంతపురానికి చెందిన సాకే ఆంజనేయులు (31), జి రోజా (26) దివ్యాంగులు. వీరు అనంతపురం నుంచి మూడు చక్రాల బండిలో పుంగనూరు నియోజకవర్గం సదుం మండలంలోని గాండ్లపల్లెకు చేరుకున్నారు. అక్కడి నుంచి ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో కలిసి పాదయాత్ర ప్రారంభించారు. ఇచ్ఛాపురం వరకు తమ అభిమాన నేతతో కలిసి పాదయాత్ర సాగిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

– బి.కొత్తకోట

క్రీడాకారులకు అండగా ఉండాలి



'అన్నా.. చదువుకుని ఆటల్లో బాగా రాణిస్తూ ఉండే క్రీడాకారులకు అండగా నిలబడి మీరు భరోసా ఇవ్వాలి. మీ మాట కోసం క్రీడాకారులు ఆశగా ఎదురు చూస్తూ ఉండారు..' అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌కే.ఇమామ్ కోరారు. పుంగనూరు నియోజకవర్గంలోని చల్లావారిపల్లె సమీపంలో జననేతను కలిసి క్రీడాకారుల కష్టాలు తెలియజేశారు. వారికి అండగా ఉండాలని కోరారు.

– చిత్తూరు అర్బన్

నా బిడ్డకు ప్రాణభిక్ష పెట్టండి సామి



'సెట్టంత కొడుకయ్యా.. ఇప్పటికే రెండు సార్లు ఆపరేషన్లు చేయించినాం. అయినా వాడి పరిస్థితి మార్లేదు. మీరే ఆదుకోవాలి. నాబిడ్డకు ప్రాణభిక్ష పెట్టాలి సామీ..' అంటూ పుంగనూరు నియోజకవర్గంలోని చల్లావారిపల్లె పంచాయతీ శ్రీనివాసపురానికి చెందిన ఎం.రత్నమ్మ కోరారు. ప్రజాసంకల్పయాత్రలో జననేతను కలిసిన ఆమె తన కుమారుడు ఆంజనేయుల్ని చూపించారు. 21 ఏళ్ల వయస్సున్న కొడుకుకు తలలో ఓ గడ్డ ఉందని.. రెండు సార్లు ఆపరేషన్లు చేయించినా ఫలితం లేకుండా పోతోందన్నారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించడానికి తమ వద్ద అంత డబ్బుల్లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంజనేయులకు మెరుగైన వైద్య సేవలందించడానికి వెంటనే చర్యలు చేపట్టాలని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన సిబ్బందిని ఆదేశించారు.

టూరిజం..ప్రయివేటిజం



'రాష్ట్ర టూరిజం శాఖను ప్రైవేటుపరం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కుట్ర పన్నుతున్నారని' ఆ శాఖ ఉద్యోగుల సంఘం నాయకులు ఆరోపించారు. 2014 ఎన్నికలకు వెళ్లకమునుపు అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తామని చెప్పిన తెలుగుదేశం పార్టీ.. నాలుగేళ్లు కావస్తున్నా ఇప్పటి వరకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలేదన్నారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా చిత్తూరు జిల్లాలో పాదయాత్ర చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాష్ట్ర టూరిజం అభివృద్ధి సంస్థ ఉద్యోగుల సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందచేశారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.